27 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 120 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



తెలంగాణ డిజిపిగా శివధర్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందుకున్న శివధర్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు 26 సెప్టెంబర్:



వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసం లో ఆ మహనీయురాలి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, రోహిన్ రెడ్డి.

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:

## భారీ వర్షాలపై సిఎం రేవంత్ సమీక్ష

### అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబర్26( వెలుతురు): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని

## బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జిఓ జారీ

## రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

### కమిటీ సిఫారసులను ఆమోదించిన ప్రభుత్వం

### రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు

### ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం భేటీ

హైదరాబాద్,సెప్టెంబర్26( వెలుతురు):

*తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది.*






రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243D, 243Tతో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లుకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న BC కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, SC, ST, BCలకు 50% మించి

## సెప్టెంబర్‌లో మెరుగైన యూరియా సరఫరా

రాష్ట్రానికి ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు 7.88 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

### ఒక్క సెప్టెంబర్ మాసంలోనే 1.84 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

### మొదటి మూడు నెలలు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా చేయాలి

### రబీ సీజన్ కోసం ముందస్తుగానే యూరియా సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26: సెప్టెంబర్ నెలలో రాష్ట్రానికి యూరియా సరఫరా గత నెలల కంటే మెరుగ్గా రావడం రైతులకు ఎంతో ఊరట కలిగించిందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు వెల్లడించారు. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు రాష్ట్రానికి మొత్తం 7.88 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందగా, వీటిలో ఒక్క సెప్టెంబర్ నెలలోనే 1.84 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా కావడం ఒక ముఖ్యమైన పరిణామమని

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉన్నాం

### దసరా పండుగ దృష్ట్యా ప్రజల రవాణాకు ఆటంకం కలగకుండా చర్యలు

### మూసీ పరివాహక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

### భారీ వర్షాలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి టెలీ కాన్ఫరెన్స్



హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 26: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలపై ముఖ్యమంత్రి

## ఆహ్లాదం, ఆరోగ్యం, పెట్టుబడులు, ఉద్యోగాలు..

- సంప్రదాయ వంటకాలకు ప్రపంచవ్యాప్త ప్రచారం
- హెలీ టూరిజం.. టూరిజం పోలీస్ వ్యవస్థ ప్రారంభం...
- ఫిల్మ్, మెడికల్ టూరిజం పోర్టల్ల ప్రారంభం...
- బహుముఖ అవకాశాలకు మార్గంగా పర్యాటక రంగం

### అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో హోటళ్లు...

### నేడు శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్...

### హాజరుకానున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26: నచ్చిన అడవి... మెచ్చిన వంట... దుమికే జలపాతం.. హెలీకాప్టర్ విహారం... డబుల్ డెక్కర్ పడవ ప్రయాణం... అడవి జంతువుల సందర్శన... పర్యాటకం అంటే అంతేనా అంటే ఇప్పటి వరకు దాదాపు అంతే... కానీ ఇప్పుడు ఆ అర్థం మరింత విస్తృతమవుతోంది. నచ్చిన అడవి దగ్గరే రాత్రి వేళ బస చేసే అవకాశం.. నిశి రాత్రి వేళ అడవి జంతువులను చూడడం... మన సంప్రదాయ వంటలను ప్రతి ఒక్కరికి పరిచయం చేయడం.. మనం అందించే వైద్య

## దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తెలంగాణ

- రాష్ట్రంలో ఏరోస్పేస్ ఎకోసిస్టమ్ బలోపేతంపై మేధోమథనం
- పారిశ్రామికవేత్తలు, నిపుణుల సలహాలు, సూచనల స్వీకరణ
- ఏరోస్పేస్ ఎంఎస్ఎంఈ పార్క్, పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**తెలంగాణను దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఫిక్కీ తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ కమిటీ సహకారంతో శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్రంలోని ప్రముఖ ఏరోస్పేస్ పారిశ్రామికవేత్తలు, నిపుణులతో ఆయన మేధోమథనం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏరోస్పేస్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్తు ప్రణాళికలపై సలహాలు, సూచనలు స్వీకరించారు.**





హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26: 'రాష్ట్రంలో ఏరోస్పేస్ ఎకోసిస్టం బలోపేతానికి 60 ఏళ్ల కిందటే బలమైన అడుగులు పడ్డాయి. ఇప్పుడా ఫలితాలు మన కళ్ల ముందు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే 30కి పైగా ఏరోస్పేస్ & డిఫెన్స్ ఓఈఎంఎస్ లు, వేయికి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. డీఆర్డీవో, హాల్, జీఎంఆర్, టాటా, అదానీ ఎల్బిట్, సాఫ్రాన్, బోయింగ్- టీఏఎస్ఎల్ జేవీ వంటి దిగ్గజ సంస్థల కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ రూ. 28,000 కోట్లకు పైగా ఉంది. అంతర్జాతీయ స్థాయిలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుంటూనే దేశ ఏరోస్పేస్ రాజధానిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఈ ప్రక్రియలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నాం' అని వివరించారు. 'ఆదిభట్ల ఏరోస్పేస్ సెజ్ తరహాలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్రంలో ఫేజ్-2 ఏరోస్పేస్, డిఫెన్స్ క్లస్టర్

## హెచ్ఎండిఏ ప్లానింగ్ విభాగంలో అవినీతి తిమింగలం

hmda Growing Global

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26: హెచ్ఎండిఏ పరిధి లోని అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ జోన్ – 2 లో పని చేస్తున్న జివివి. ప్రసాద్ అనే అధికారిపై అవినీతి మరకలు. హెచ్ఎండిఏ పరిధిలో అనుమతులకు లక్షలు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు. పోస్ట్ కోసం పైరవీ చేసి ఒచ్చిన ఈయన భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు తెలుస్తుంది. ప్రమోషన్ లో బాగంగా డిపిసి అయింది. ప్రభుత్వనికి రావాల్సిన ఫైల్ ను వద్దని ఆపిన కమిషనర్. సదరు అధికారి తీరుపై తీవ్ర అసంతృప్తిలో ఉన్న సర్ఫ రాజ్ అహ్మద్. ఒరిజినల్ గా హెచ్ఎండిఏ ఉద్యోగి ఆయన ఇయనను గతంలో అరవింద్ కుమార్ ఉన్నప్పుడు నల్లగోండకు బదిలీ చేసారు. ఎలాంటి అర్హతలు లేకున్నా డిపార్ట్మెంట్ ను బాగానే మానేజ్ చేస్తున్నారట. ఈ అధికారి మీద కమిషనర్ ద్రుష్టి పెట్టాలని అంటున్నారు. అవినీతి నిరోధక శాఖ



అధికారులు సైతం ద్రుష్టి పెడితే బాగుటుంది అంటున్నారు జనం. ఇందులో భాగంగానే హెచ్ఎండిఏ లో నేరుగా రిక్రూట్మెంట్ చేయకుండా కంట్రీ టౌన్ ప్లానింగ్ ద్వారా హెచ్ఎండిఏ కు సిబ్బందిని కేటాయించాలని నిర్ణయించింది. సదరు అధికారి పైనున్న వారి మాటలను లెక్క చేయడం లేదట . కన్సల్టెంట ద్వారా భారీగా వసూళ్లు చేస్తున్నారా జోరుగా ప్రచారం సాగుతోంది. కమిషనర్ సర్ఫ రాజ్ ఇలాంటి వారిపై ద్రుష్టి పెట్టాలని కోరుతున్నారు. శాఖ పరమైన విచారణ జరిపించి బయటకు పంపాలని కోరుతున్నారు గతా ఉద్యోగులు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం...

### మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26: స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం... కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల వారిని రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధి కి ఇది నిదర్శనం..అగ్రవర్ణమైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం బిసి రిజర్వేషన్లు అమలు కోసం అహర్నిశలు కృషి చేసారు. బిసి సమాజం పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరపున

## రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ BC కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% BC కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000ం) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

## భారీ వర్షాలపై సిఎం రేవంత్ సమీక్ష

లోతట్టు- ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ, హైడ్రాతో పాటు- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ-కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్‌ఎంసీ బృందాలు రంగలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉన్నాం

రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్‌ఎంసీ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మీ ఆలయం సమీపంలోని లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో-లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీమ్‌లను, అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు.

## దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తెలంగాణ

విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం ప్రత్యేక ఏరోస్పేస్ ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయబోతున్నాం. హైదరాబాద్ ను గ్రీన్ ఏవియేషన్ హబ్ గా తీర్చి దిద్దేలా డ్రోన్ టెక్నాలజీ, గ్రీన్ ఏవియేషన్ ఫ్యూయల్స్ రంగాలక ప్రభుత్వం తరపున అండగా ఉంటాం' అని చెప్పారు. 'పారిశ్రామికాభివృద్ధి, అనుమతుల్లో జాప్యం తలెత్తకుండా అధికారులు, పారిశ్రామికవేత్తలు, నిపుణులతో కూడిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను త్వరలో ఏర్పాటు చేస్తాం. ఏరోస్పేస్ రంగంలో స్కిల్డ్ వర్కర్స్ కొరత తీవ్రంగా ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు రాష్ట్రంలోని ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను దత్తత తీసుకోవాలని ఇక్కడికొచ్చిన పారిశ్రామికవేత్తలను కోరుతున్నా. మీ సహకారంతో తెలంగాణ యువతను డిజైన్, ఏవియానిక్స్, కాంపోజిట్స్, డిజిటల్ ట్విన్ టెక్నాలజీ తదితర అధునాతన రంగాల్లో అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, హెచ్ సీ రోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డా.రాధాకృష్ణ, ఫిక్కీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ హెడ్ రాజీవ్ జూలకంటి, కో-చైర్మన్ జయదేవ్ మీలా, దిగ్గజ ఏరోస్పేస్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం...



వారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసేందుకు కృషి చేసింది. రాజకీయ, సాంకేతిక, న్యాయ పరమైన, రాజ్యాంగ పరమైన అన్ని రకాల చర్యలు తీసుకొని ఇప్పుడు జీవో ఇచ్చింది దేశంలో ఒక పకడ్బందీగా, కులఘనన చేపట్టి, బీసీ కమిషన్ వేసి అన్ని రకాలుగా సాంకేతికంగా సమాచారాన్ని సేకరించి రిజర్వేషన్లు అమలు చేసేందుకు జీవో ఇచ్చింది. ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి కి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న తపనకు నిదర్శనం.. అన్ని వర్గాలు సహకరించి రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడాలని విజ్ఞప్తి.. మహేష్ కుమార్ గౌడ్

# సెప్టెంబర్‌లో మెరుగైన యూరియా సరఫరా

తెలిపారు. గత నెలలో ప్రతి సారి కేటాయించిన యూరియా కంటే తక్కువగా సరఫరా అవడం వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పదే పదే కేంద్రాన్ని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం వలన ఈ నెలలో అదనంగా యూరియా సరఫరా జరిగిందని అన్నారు. ఏప్రిల్ నెలలో 1.71 లక్షల మెట్రిక్ టన్నులకు 1.21, మే నెలలో 1.61 లక్షల మెట్రిక్ టన్నులకు 0.88, జూన్ నెలలో 1.70 లక్షల మెట్రిక్ టన్నులకు 0.98, జులై నెలలో 1.60 లక్షల మెట్రిక్ టన్నులకు 1.43, అగస్టు నెలలో 1.70 లక్షల మెట్రిక్ టన్నులకు 1.55 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయిన విషయాన్ని గుర్తుచేశారు. దిగుమతి టెండర్లలో ఆలస్యం, అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా దిగుమతులపై ప్రతికూల ప్రభావం పడటం, దాని వల్ల కేంద్రం కూడా రాష్ట్రాలకు సరిపడా యూరియాను అందించలేకపోవడం రైతులను ఇబ్బందులకు గురి చేసిందని వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వెనుకాడకుండా రైతుల అవసరాలు తీర్చడానికి నిరంతరం కృషి చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా కేంద్ర మంత్రులను కలవడం, తానే కేంద్రంతో భేటీలు జరపడం, మా ఎంపీలు పార్లమెంట్ అవరణలో నిరసనలు వ్యక్తం చేసి వినతిపత్రాలు సమర్పించడం, అధికారులు కేంద్ర ఎరువుల శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరపడం వలన కేంద్రం చివరకు సానుకూలంగా స్పందించి ఈ నెలలో అదనంగా యూరియా సరఫరా చేసిందని మంత్రి తెలిపారు. ఆగస్టు నెలలోనే సెప్టెంబర్ కేటాయింపుతో పాటు అప్పటి వరకు ఏర్పడిన లోటును కూడా భర్తీ చేసేలా యూరియా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని, దానికి అనుగుణంగానే సెప్టెంబర్ మాసంలో కేటాయించిన 1.60 లక్షల మెట్రిక్ టన్నులకు బదులుగా 25వ తేదీ వరకు 1.84 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి అందాయని చెప్పారు. ఇదే రైతులకు ఊరట కలిగించే అంశమని అన్నారు. ఇప్పటికే అందిన యూరియాతో పాటు ఈ రోజు, రేపు వరుసగా CIL, IPL-Gangavaram, NFL-Vizag, IPL-Jupiter, IFFCO, Narmada, NBCL-Symphony, SPIC కంపెనీల నుండి మరో 9864 మెట్రిక్ టన్నులు, 9674 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానుందని తెలిపారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన వరంగల్, మంచిర్యాల, గద్వాల, కరీంనగర్, పందిళ్లపల్లి, జడ్చర్ల, తిమ్మాపూర్ ప్రాంతాలకు చేరుకుంటుందని, అక్కడి నుండి జిల్లాలకు సరఫరా అవుతుందని వివరించారు. అంతేకాక, NFL - Mangala, CIL -Grace, IPL-Gangavara-Jupiter, IPL-Rek Grace, SPIC, KRIBHCO, IPL-Jupiter, NBCL-Wadi, CIL-Ruby కంపెనీల నుండి మరో 34,700 మెట్రిక్ టన్నుల యూరియా రేక్ ప్లాన్ ఉందని, ఇది ఈ నెలాఖరు వరకు రాష్ట్రానికి చేరుకునే అవకాశం చెప్పారు. గత ఖరీఫ్ సీజన్‌లో ఇదే సమయానికి 9.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగడాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం ఇప్పటి వరకు జిల్లాలకు 9.50 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేశామని మంత్రిగారు తెలిపారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో జులై నెలలోనే గత ఏడాది కంటే 1 లక్ష మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా అమ్ముడవ్వడం రైతుల అవసరాలు ఎక్కువయ్యాయని, అయితే అప్పట్లో కేంద్రం నుండి సరఫరా తక్కువ రావడం వలన రైతులు కొంత ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. అయినప్పటికీ జిల్లాలకు గత ఏడాది ఇదే సమయానికి కంటే ఎక్కువ యూరియాను ఈసారి రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయగలిగిందని చెప్పారు. ఉదాహరణకు నల్లగొండ జిల్లాకు గతేడాది కంటే 5 వేల మెట్రిక్ టన్నులు, పెద్దపల్లికి 3200 మెట్రిక్ టన్నులు, కరీంనగర్ కు 2580 మెట్రిక్ టన్నులు, వనపర్తికి 1600 మెట్రిక్ టన్నులు ఎక్కువగా సరఫరా చేశామని తెలిపారు. రానున్న రబీ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలో ప్రతి నెలకు 2 లక్షలకు తగ్గకుండా యూరియా సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరినట్టు మంత్రి తెలిపారు. రబీ సీజన్ కు వాస్తవ ప్రణాళిక 10.40 లక్షల మెట్రిక్ టన్నులు అని, ఖరీఫ్ లో జరిగినట్టుగా రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఉండాలంటే రబీ సీజన్ మొదటి 3 నెలలలో 6 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గకుండా యూరియాను సరఫరా చేయాలని మంత్రి కోరారు. రైతుల అవసరాల దృష్ట్యా యూరియా సరఫరా విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని నిరంతరం ఒత్తిడి చేయడం, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించడం కొనసాగిస్తుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని ఆయన హామీ ఇచ్చారు.

# ఆహ్లాదం, ఆరోగ్యం, పెట్టుబడులు, ఉద్యోగాలు..

సేవలను ప్రపంచానికి తెలియజేయడం.. వాటి కోసం వచ్చే వారికి అన్ని వసతులు కల్పించడం.. వారి సందేహాలు నివృత్తి చేయడం.. సందర్శన కోసం మన దగ్గరకు వచ్చే పర్యాటకులకు సకల వసతులు కల్పించి వారికి మరిచిపోలేని మధురానుభూతి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక శాఖ వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అనేక నూతన ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతోంది...ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ శిల్పారామం వేదికగా శనివారం నిర్వహించే తెలంగాణ టూరిజం కాంక్లేవ్-2025లో వాటిని రాష్ట్ర ప్రజలకు ఆవిష్కరించనుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి ఇందులో పాల్గొననున్నారు... కాంక్లేవ్‌లో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారు...

### 15 వేల కోట్ల పెట్టుబడులు, 50 వేల ఉద్యోగాలు....

పర్యాటక రంగాన్ని కేవలం ఆహ్లాదానికే పరిమితం చేయకుండా దాని నుంచి పెట్టుబడులు ఆకర్షించడం... పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టకుంది. అందులో భాగంగా ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ), పూర్తిగా ప్రైవేటు పెట్టుబడులను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం టూరిజం పాలసీని అధ్యయనం చేసిన పలువురు పెట్టుబడిదారులు రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, హాస్పిటాలిటీ ప్రాజెక్టుల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. ఇందులో అనంతగిరి కొండల్లో జెసోమ్ అండ్ జెన్ మేఘా సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అత్యాధునిక వెల్‌నెస్ సెంటర్, ద్రాక్ష పంట నుంచి వైన్ తయారీ యూనిట్, అటవీ ప్రాంతంలో తాజ్ సఫారీ, మహేంద్ర కంపెనీ ఆధ్వర్యంలో వాటర్‌ఫ్రంట్ రిసార్ట్స్, ఫైవ్ స్టార్ హోటల్స్, తెలంగాణలో టైర్ 2 నగరాల్లో జింజర్ హోటళ్లు, నాగార్జున సాగర్‌లో వెల్‌నెస్ రిట్రీట్.. వెడ్డింగ్ డెస్టినేషన్ సెంట బుద్ధవనాన్ని మరింత ఆకర్షనీయంగా తీర్చిదిద్దేందుకు తైవాన్‌కు చెందిన %ఖీశీ స్త్రఖుఅస్త్ర ఒష్టుఅ% సిద్దంగా ఉంది. ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో నేడు ఈ సంస్థలు ఆయా పనులకు సంబంధించి ఒప్పందాలు చేసుకోనున్నాయి. ఫలితంగా రూ.15 వేల కోట్లు పెట్టుబడులు తెలంగాణకు రావడంతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 50 వేల మందికి ఉపాధి లభించనుంది...

### అంతర్జాతీయ చిత్ర నగరిగా....

ప్రపంచ స్థాయి చిత్రాల నిర్మాణ కేంద్రంగా ఇప్పటికే హైదరాబాద్‌కు మంచి పేరు ఉంది.. దానిని మరింగా అభివృద్ధి ప్రపంచ చిత్ర పరిశ్రమకు మరింత స్నేహపూరిత వాతావరణం కల్పించి అత్యధిక చిత్రాలు హైదరాబాద్‌లోనే నిర్మించేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా శనివారం రోజు ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను ప్రారంభించనుంది. ఈ పోర్టల్ ద్వారా సినిమా నిర్మాణాలకు సంబంధించి సింగిల్ విండో అనుమతులు ఇవ్వడంతో పాటు ఏఐ ద్వారా వివిధ లోకేషన్లలో షూటింగ్‌లకు తక్షణ అనుమతి లభించనుంది. ఈ సులువైన విధానాలతో జాతీయ, అంతర్జాతీయ చిత్ర నిర్మాణాలకు హైదరాబాద్ నిలయంగా మారనుంది..

### ఆరోగ్య నగరం....

చౌక ధరల్లోనే మెరుగైన వైద్య సదుపాయం అందుబాటులో ఉండడంతో ప్రపంచం నలుమూలల నుంచి ఇప్పటికే పెద్ద సంఖ్యలో హైదరాబాద్ ఆసుపత్రులకు వస్తున్నారు.. వారిని మరింత పెద్ద సంఖ్యలో ఆకర్షించేందుకు తెలంగాణ మెడికల్ వాల్యూ టూరిజం (ఎంవీటీ) పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రారంభించనుంది. ఈ పోర్టల్‌లో హైదరాబాద్‌లో ఏ ఏ ఆసుప్రతులు ఉన్నాయి... ప్రముఖ వైద్యులెవరు.. వారు ఏరకమైన సేవలు అందిస్తారు... ఏ బీమా సౌకర్యం అందుబాటులో ఉంది.. వీసాల జారీ.. పొడిగింపు తదితర వివరాలుంటాయి. విమానాశ్రయం నుంచి ఆ ఆసుపత్రికి ఎలా చేరుకోవాలనే వివరాలుంటాయి. అలాగే ఆయా దేశాల నుంచి వచ్చే వారి సౌలభ్యం కోసం వారి భాషను అనువదించే ట్రాన్స్‌లేటర్ల వివరాలు ఉంటాయి. ఫలితంగా పెద్ద సంఖ్యలో హెల్త్ టూరిజం అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి....

### హెలీకాప్టర్ విహారం....

రాష్ట్రంలో ఇప్పటి వరకు హెలీకాప్టర్ టూరిజం లేదు... పెరిగిన జీవన ప్రమాణాలు... సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు పర్యాటకులు సరికొత్త అనుభూతి చెందేందుకు హెలీకాప్టర్ టూరిజాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతోంది.. తొలుత హైదరాబాద్ నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం వరకు హెలీకాప్టర్ సేవలు ప్రారంభిస్తారు.. పర్యాటకుల ఆదరణ ఆధారంగా దానిని మరింతగా విస్తరిస్తారు... సీ ప్లేన్ అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం, శ్రీశైలం నుంచి భద్రాచలం వరకు సీప్లేన్ విహారం ఉండనుంది. నీటి మీద మాత్రమే లాంచ్‌య్యే సీ ప్లేన్‌లను రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలపై (ఫీజుబిలిటీ) అధ్యయనం సాగుతోంది..

### మన వంట రుచులు....

తెలంగాణలో వంటల వైవిధ్యం ఎంతగానో ఉంది.. హైదరాబాద్ బిర్యాని ప్రపంచ ప్రసిద్ధం.. అలాగే మన సర్వపిండి.. సకినాలు... బోటి కూర... ప్రతి జిల్లాల్లో ప్రత్యేకమైన వంటకాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఏ ప్రాంతంలో ఏ వంట.. ఆ వంట ప్రత్యేకతలతో కూడిన మ్యాప్ తయారు చేసింది. ఈ వంటకాలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు నెదర్లాండ్స్ ప్రభుత్వంతో మన ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. ఈ ఒప్పందాలతో మనం వంటలకు అంతర్జాతీయంగా గిరాకీ పెరగడంతో పాటు స్థానిక ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి...

### పర్యాటకులకు భద్రత...

తెలంగాణను సందర్శించే ప్రతి పర్యాటకునికి సరైన భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఇప్పటి వరకు తెలంగాణలో కేవలం 15 మంది టూరిస్ట్ పోలీసులే ఉండగా ఆ సంఖ్యను 90కు పెంచాలని నిర్ణయించింది. ఇటీవల కాలంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి మహిళలు ఒంటరిగానే పర్యాటక ప్రదేశాలకు వస్తున్నారు.. వారికి భద్రత, భరోసా కల్పించేలా ఈ టూరిస్ట్ పోలీసులు సేవలు అందించనున్నారు...

### ప్రయాణం వసతి....

తెలంగాణలోని పర్యాటక ప్రదేశాలకు వెళ్లేవారు రైళ్లు, బస్సులు, అవసరమైన వాహనాల్లో సాఫీగా ప్రయాణం చేసేందుకు వీలుగా ఐఆర్‌సీటీసీ, ఇతర ట్రావెలింగ్ సంస్థలతో టూరిజం శాఖ ఒప్పందం చేసుకుంటోంది. వీటితో పర్యాటకులు కోరుకునే వాహనాలను అందుబాటులో ఉంటాయి..పర్యాటకుల సంఖ్య ఆధారంగా భారీ వాహనాలు క్యారవాన్‌లు అందుబాటులో ఉంచుతారు...అలాగే డిజిటల్ టూరిజం కార్డ్‌ను అందుబాటులో ఉంచనున్నారు. ఈ కార్డును రీఛార్జ్ చేసుకుంటే వివిధ ఆలయాలు, రవాణా వాహనాలు, హోటళ్లలో రాయితీలు లభిస్తాయి. ఒకే కార్డు పలు చోట్లు ఉపయోగపడడంతో పర్యాటకులకు ఎంతో ఉపశమనంగా ఉంటుంది.

### భారీ కార్యక్రమాలు అవార్డులు...

తెలంగాణలో భారీ కార్యక్రమాల నిర్వహణకు వీలుగా బుక్ మై షోతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంటుంది.. ఈ ఒప్పందంతో భారీ సినిమా ఈవెంట్లు, ఎగ్జిబిషన్లు, ఇతర కార్యక్రమాలు నిర్వహించే వీలుంటుంది. పర్యాటక రంగంలోని హోటళ్లు, ఇతర సంస్థలు అందించే సేవల ఆధారంగా వాటికి రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ప్రదానం చేయనుంది...


### ముచుకుందా ప్రారంభం...

జల విహారాల ప్రోత్సాహంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం హుస్సేన్ సాగర్‌లో 120 సీట్ల సామర్థ్యమున్న డబుల్ డెక్కర్ బోట్‌ను శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనుంది. హైదరాబాద్‌కు ఒక నాడు జీవనాడిగా ఉన్న మూసీ అసలు పేరైన ముచుకుందా పేరును ఈ బోట్‌కు పెట్టారు..

# హైడ్రా చర్యలతో చెరువులకు కళ

## - బతుకమ్మ కుంటకు దక్కిన మోక్షం

**హైదరాబాద్,సెప్టెంబర్26( వెలుతురు):** హైదరాబాద్‌తో పాటు నగరంతోపాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను అమలు చేస్తోంది. బతుకమ్మ కుంటను రక్షించడం ఓ పెద్ద విజయంగా చూడాలి. నిజానికి శుక్రవారం ఇది ప్రారంభం కావాల్సి ఉన్నా వర్షాల కారణంగా వాయిదా పడింది. ఇప్పటికే అనేక చెరువులకు హైడ్రా విముక్తి కలిగించింది. అనేక ఆక్రమణలను తొలగించింది. కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా ఎదుర్కొ నేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబోతున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్ఆర్ఎస్సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్ఆర్ఎస్సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది. ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని, యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు



వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. సరైన ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. అందులో భాగంగా ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్ఆర్ఎస్సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచుకున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు. కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్ఆర్ఎస్సీ పటాలు ఉపయోగపడతాయి. ఎన్ఆర్ఎస్సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979-2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఈ క్రమంలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.

## ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాథ్ శ్రమదాన్




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
హైదరాబాద్‌లోని సదరన్ రీజియన్‌లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (GSI) దేశవ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవ, 2025 ప్రచారంలో భాగంగా సెప్టెంబర్ 25, 2025న ఉదయం 8:00 గంటలకు బండ్లగూడలో 'ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాథ్ శ్రమదాన్' అనే సామూహిక శుభ్రతా డ్రైవ్‌ను నిర్వహించింది. పెద్ద అంబర్‌పేట్ మునిసిపాలిటీ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. GSI సదరన్ రీజియన్‌కు చెందిన 400 మందికి పైగా అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు, ఇది పరిశుభ్రత సందేశాన్ని వ్యాప్తి చేయడానికి బ్యానర్లు మరియు నినాదాలను మోసుకెళ్ళి 1 కి.మీ. స్వచ్ఛతా ర్యాలీతో ప్రారంభమైంది. దీని తర్వాత పరిసరాలను శుభ్రం చేయడానికి సమిష్టి ప్రయత్నం జరిగింది. సభను ఉద్దేశించి ప్రసంగించిన GSI సదరన్ రీజియన్ అదనపు డైరెక్టర్ జనరల్ & HOD శ్రీ బసబ్ ముఖోపాధ్యాయ, పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన పెంచడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు మరియు పౌరులు తమ పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడుకోవడానికి సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం యొక్క దార్శనికతకు తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, పాల్గొన్న వారందరూ తెలుగులో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

## సాంస్కృతిక కళా సారధి కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి

### - మంత్రి జూపల్లి



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ప్రతి నెల ఒక నిర్ణీత తేదిన వేతనాలు, పీఆర్సీ అమలు, వాహన సదుపాయం, తదితర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం - భాషా సాంస్కృతికశాఖ సారథి కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. సాంస్కృతిక సారథి కళాకారులకు హెల్త్ కార్డులు,, మృతిచెందిన కళాకారుల కుటుంబాలకు పరిహారం, మెటర్నిటీ లీవులు, ఏరియర్స్, ఇందిరమ్మ ఇండ్లు, బస్ పాసులు వంటి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి.. పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కళాకారులకు జిల్లాకో వాహనం, దానికి మైక్ సిస్టం సదుపాయాన్ని కల్పించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సాంస్కృతిక కళా సారథులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం తెలంగాణ ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రూపొందించిన పాటల సీడీని మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ సంచాలకుడు ఏనుగు నర్సింహా రెడ్డి, సాంస్కృతిక కళా సారథి చైర్ పర్సన్ డా. వెన్నెల గద్దర్, కళాకారులు పాల్గొన్నారు.

## అకాడెమియా - ఇండస్ట్రీ సహకారంపై చర్చలు



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 26:**
ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (IIM) జమ్ము ఆధ్వర్యంలో హోటల్ లెమన్ ట్రీ ప్రీమియర్‌లో రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ జరిగింది. పాలసీ మేకర్స్, విద్యావేత్తలు, పరిశ్రమ ప్రతినిధులు హాజరై భవిష్యత్ వర్క్‌ఫోర్స్ రెడినెస్, టెక్నాలజీ, అకాడెమియా–ఇండస్ట్రీ సహకారం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశాన్ని IIM జమ్ము డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. సహాయ్ ప్రారంభించారు. సంస్థ అభివృద్ధి, అంతర్జాతీయ గుర్తింపులు, అలాగే యువతలో ఆవిష్కరణలు, వ్యాపార స్ఫూర్తి పెంపొందించేందుకు ప్రారంభించిన 'ప్రాజెక్ట్ యువ' కార్యక్రమాన్ని ఆయన వివరించారు. కాన్ఫరెన్స్‌లో 'షేపింగ్ లీడర్స్ ఆఫ్ టుమారో', 'పవర్ ఆఫ్ నెట్‌వర్కింగ్', 'లెర్నింగ్ బియాండ్ బుక్స్' అనే మూడు ప్యానెల్ చర్చలు జరిగాయి. విద్యార్థులను భవిష్యత్ కార్పొరేట్ అవసరాలకు సిద్ధం చేయడానికి ఆవిష్కరణ, అనుకూలత, అనుభవాత్మక విద్య అవసరమని నిపుణులు సూచించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నితిన్ ఉపాధ్యాయ్ (డీన్ అకాడెమిక్స్), డాక్టర్ మహేశ్ గడేకర్ (చైర్‌పర్సన్ ప్లేస్‌మెంట్స్), ప్రొఫెసర్ సంజయ్ గుప్తా (కో–చైర్‌పర్సన్ ప్లేస్‌మెంట్స్) వంటి సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు మాట్లాడారు. విద్యను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు.

## పబ్లిక్ హెల్త్ లో కన్సల్టెంట్ పేరిట మరో తిమింగలం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**



పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ లో దందా పై అధికారి ఈఎన్సీతో కలిసి ఎస్ఈ ( సూపర్ ఇండెంటెండ్ ఆఫ్ ఇంజనీరింగ్ ) నర్సింహా రెడ్డి భారీగా అవినీతి చేస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. ఎస్కె కన్సల్టెంట్ పేరుతో డిపార్ట్మెంట్ లో ఎలాంటి టెండర్ కైనా ఇద్దరు అధికారులదే హావ అంటున్నారు కాంట్రాక్టర్లు. సీఎం రెడ్డి కాబట్టి ఈఎన్సీగా భాస్కర్ రెడ్డిని కొనసాగిస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. కీలక పోస్టులో ఉన్న భాస్కర్ రెడ్డి టెండర్లలో పెద్ద మొత్తంలో ఆస్తులు కూడబెడుతున్నారని జోరుగా చర్చ నడుస్తోంది. ప్రభుత్వ పెద్దల ప్రోద్బలంతో విచ్చల విడిగా డిపార్ట్మెంట్ ను దోచుకుంటున్నారని అంటున్నారు. సొంతంగా నర్సింహా రెడ్డి కొన్సల్టెంట్ నడుపుతు నచ్చిన వారికే టెండర్లు ఇస్తున్నారట. మొదటి నుండి ఈఎన్సీ, ఏస్ఈ ల వ్యవహార శైలీపై సొంత డిపార్ట్మెంట్ వాళ్ళు చెవులు కొరుక్కుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండి ప్రజా ధనాన్ని వ్యక్తిగత కన్సల్టెంట్ ల ద్వారా కొల్లగొడుతున్నారు. ఇలాంటి వారిపై ఏసిబి విచారణ చేయాలనీ కూరుతున్నారు జనం. ఈఎన్సీ భాస్కర్ రెడ్డి, ఏస్ఈ శ్రీనివాస్ రెడ్డిల మీద దృష్టి సారించాలని చెప్తున్నారు. శాఖ సెక్రెటరి పూర్తీ స్థాయిలో ద్రుష్టి పెట్టి సమర్ధవంతమైన అధికారులను ప్రోత్సహించాలని అంటున్నారు. శాఖ పరమైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వస్తుంది. అవినీతీ నిరోధక శాఖ దృష్టిలో ఈ అంశం ఉన్నట్లు సమాచారం. డిపార్ట్మెంట్ లో టెండర్ల అంశంలో నేరుగా కాంట్రాక్టర్ల కు సలహాలు ఇస్తూ గందరగోళం సృష్టిస్తున్నారట. సెక్రెటరీ శ్రీదేవి సైతం వీటన్నిటిపై ద్రుష్టి పెడితే బాగుటుంది అంటున్నారు

# మానవత్వం చాటిన మంత్రి దామోదర్ రాజనర్సింహా.

- దశాబ్ధ కాలంగా నిరుపయోగంగా ఉన్న రోగుల సహాయకుల (ధర్మశాల) కేంద్రం.
- అధికారుల నిర్లక్ష్యం పై అగ్రహం వ్యక్తం చేసిన మంత్రి
- అసుపత్రి కి వచ్చే రోగుల సహాయకుల ధీన పరిస్థితి పై చలించిన మంత్రి
- మంత్రి చోరవ తో కదిలిన అధికార యంత్రాంగం
- నిలోఫర్ అసుపత్రిలోని ధర్మశాల భవనాన్ని (Go 3 భవనం లో 72 రూములు) స్వాధీనం చేయాలని జి హెచ్ ఎం సి కమీషనర్ కు హెల్త్ సెక్రటరి అదేశం.
- ఆనందం తో మంత్రి దామోదర్ రాజనర్సింహా కి కృతజ్ఞతలు తెలిపిన నిలోఫర్ అసుపత్రి రోగుల సహాయకులు.

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని ఎంతో ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీ లోని అనుబంద 10 టీచింగ్ అసుపత్రులలో వైద్య సేవల బలోపేతం పై వైద్య శాఖ ఉన్నతాధికారులతో వరసగా సమీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ కి అనుబంద కాలేజీ నిలోఫర్ అసుపత్రి లో ఓ పి, ఐ పి, రోగుల కు అందిస్తున్న సేవలు, ఎక్విప్ మెంట్ ఉపయోగం, రిపేర్లు, డాక్టర్లు, నర్సింగ్ స్టాప్, ఇతర సిబ్బంది, రోగులకు కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాల కల్పన పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి అసుపత్రికి వచ్చే నిరుపేద కుటుంబాలకు చెందిన రోగుల సహాయకులు ఆసుపత్రి బయట చెట్ల కింద, ఆసుపత్రి రోడ్డు పక్కన ఎదురుచూపులు చూస్తూ నిలువ నీడ లేక పడుతున్న దీనగాథ పై మంత్రి దామోదర్ రాజనర్సింహా చలించిపోయారు. మానవత్వం తో వారిని అక్కున చేర్చుకోవాలని అధికారులను అదేశించారు. అసుపత్రిలో అన్ని భవనాల పరిస్థితి పై ఆరాతీసారు, నిలోఫర్ అసుపత్రి స్థలంలో రోగుల సహాయకుల కోసం జి హెచ్ ఎం సి వారి సహాకారంతో పదేళ్ళ క్రితం నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉన్న సమాచారం ను మంత్రి తెలుసుకున్నారు. అధికారుల మధ్య సమన్వయం, నిర్లక్ష్యం కారణంగా గత పదేళ్ళు గా ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉంచడంపై మంత్రి దామోదర్ రాజనర్సింహా



అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నిలోఫర్ అసుపత్రి లోని ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించాలని అధికారులను అదేశించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా గారి అధేశాల మెరకు రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డా. క్రిస్టినా జడ్ చోంగ్తూ అధ్యక్షతన నిలోఫర్ అసుపత్రి డవలప్ మెంట్ సోసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ ఎండి ఫణింద్ర రెడ్డి, డి ఎం ఈ డా. నరేంద్ర, జి హెచ్ ఎం సి జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, అసుపత్రి సూపరిటెండేంట్ డా. విజయ్ కుమార్ లు పాల్గోని ధర్మశాల భవనాన్ని (జీ – 3 భవనం లో 72 రూములు) పరిశీలించారు. నిలోఫర్ అసుపత్రి లో వైద్య చికిత్స కోసం రోగుల సహాయకుల కోసం ధర్మశాల భవనాన్ని స్వాధీనం చేయాలని వైద్య,ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డా. క్రిస్టినా జి హెచ్ ఎం సి అధికారులను అదేశించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రత్యేక చోరవతో గత పదేళ్ళుగా నిలోఫర్ అసుపత్రి స్థలంలో జి హెచ్ ఎం సి అధీనంలో నిరుపయోగంగా ఉన్నధర్మశాల భవనాన్ని (జీ – 3 భవనం లో 72 రూములు) రోగుల సహాయకులకు కేటాయించడం జరిగింది. ధర్మశాల భవనంలో ఉన్న 72 రూములను రోగుల సహాయకులకు కేటాయించాలని అసుపత్రి డవలప్ మెంట్ సోసైటీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ధర్మశాల భవనం రోగుల సహాయకులకు కేటాయించడం పై రోగుల సహాయకులు ఎంతో సంతోషం , ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా కి కృతజ్ఞతలు తెలిపిన నిలోఫర్ అసుపత్రి రోగుల సహాయకులు, బందువులు.

# అధిక వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

- క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంజనీర్ అలెర్ట్ గా ఉండాలన్న మంత్రి
- బతుకమ్మ, దసరా నేపథ్యంలో వాహనాల రాకపోకలు పెరిగాయి, వరద ప్రవాహం ఉన్న రోడ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలి
- కోతకు గురైన రోడ్లను..ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ చేయాలన్న మంత్రి
- ప్రాణ నష్టం జరగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలన్న మంత్రి
- పోలీస్ యంత్రాంగం సమన్వయంతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించిన మంత్రి
- NAM(నార్కట్ పల్లి - అద్దంకి) రోడ్ పనుల పురోగతిపై సమీక్షించిన మంత్రి
- నంది పహాడ్ x రోడ్ వెహికిల్ అండర్ పాస్ నిర్మాణం పై చర్చ

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్:**
అధిక వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులను రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అప్రమత్తం చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంజనీర్ అలెర్ట్ గా ఉండాలనీ మంత్రి ఆదేశాలు జారీచేశారు. బతుకమ్మ,దసరా నేపథ్యంలో వాహనాల రాకపోకలు పెరిగాయి. సెలవుల్లో విద్యార్థులు ఇళ్లకు చేరుకున్నారు. సరదా కోసం రోడ్ల పైకి వచ్చి ప్రాణాల మీదకి తెచ్చుకునే కొంత మంది యువత పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులతో అన్నారు. అధిక వర్షాల వల్ల కొన్ని ప్రాంతాల్లో కల్వర్టులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో



వాహనాల దారి మళ్లింపు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ఆ ప్రాంతాల్లో ప్రజా రవాణాను అనుమతించొద్దని స్పష్టం చేశారు. వరద ప్రవాహం ఉన్న రోడ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలనీ,కోతకు గురైన రోడ్లను..ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ చేయాలనీ మంత్రి ఆదేశించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ,పోలీసు శాఖలతో సమన్వయం చేసుకోవాలన్న మంత్రి,పోలీస్ యంత్రాంగం సమన్వయంతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు మంత్రి ప్రత్యేకంగా సూచన చేశారు. NAM(నార్కట్ పల్లి– అద్దంకి) రహదారి పనుల పురోగతిపై మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి మంత్రి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. నంది పహాడ్ x రోడ్ వెహికిల్ అండర్ పాస్ నిర్మాణం పై ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి తో చర్చించారు. యాక్సిడెంట్ స్పాట్స్ లేని రోడ్డుగా నిర్మిస్తున్నామని నంది పహాడ్ x రోడ్ వెహికిల్ అండర్ పాస్ నిర్మాణాన్ని వేగం చేయాలని అన్నారు. పనులకు ఇబ్బందిగా ఉన్న అక్కడి ఎలక్ట్రికల్ పోల్స్ తొలగింపు,మిషన్ భగీరథ పైపు లైన్ మార్పు వాటిపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులతో క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని సి.ఈ రాజేశ్వర్ రెడ్డి,ఇతర ఆర్ అండ్ బి అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో NAM ప్రాజెక్ట్ ఎక్జిక్యూటివ్ చైర్మన్ హరికిషన్ రెడ్డి,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.సీహెచ్ భగవాన్ రాజ్,డిప్యూటీ ప్రాజెక్ట్ హెడ్ టి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ను ప్రపంచ గోల్ఫర్లకు ప్రీమియర్ గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం

### - మంత్రి జూపల్లి కృష్ణారావు




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
అంతర్జాతీయ ఆటగాళ్లను ఆకర్షించడం వల్ల తెలంగాణ గాల్ఫ్ టూరిజం కేంద్రంగా ఎదగగల సామర్థ్యం ఉందని స్పష్టమవుతోందని, మరిన్ని మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి, హైదరాబాద్ ను ప్రపంచ గాల్ఫర్లకు ప్రీమియర్ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ టోర్నమెంట్ –2025 ముగింపు కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని.. ప్రసంగించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించి, కొత్త భాగస్వామ్యాలను ఏర్పరిచి, మన పర్యాటక రంగాన్ని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు విత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ఉన్న పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని ప్రపంచ పర్యాటకులకు ఆత్మీయ ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు.అలాగే అంతర్జాతీయ స్థాయిలో గోల్ఫ్ టోర్నమెంట్‌లను హైదరాబాద్ వేదికగా నిర్వహించబోతున్నామని మంత్రి తెలిపారు అనంతరం విజేత బంగ్లాదేశీ గోల్ఫర్ జమాల్ హుస్సేన్ కు రూ.15 లక్షలు, రన్నరప్ అక్షయ శర్మకు రూ. 10 లక్షల ప్రైజ్‌మనీ అందజేశారు. విజేతలకు, టోర్నీలో పాల్గొన్న గోల్ఫర్లకు, ఈ ఈవెంట్‌ను విజయవంతం చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ అధ్యక్షుడు బీవీకే రాజు, పీజీటీఐ సీఈవో అనుదీప్ జైన్, పీజీటీఐ డైరెక్టర్ వికాస్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో ప్రొఫెషనల్ గోల్ఫర్స్, అమ్మెచ్యూర్ గోల్ఫర్స్ , ఇండియా, చెక్ రిపబ్లిక్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ లోని ప్రముఖ అంతర్జాతీయ గోల్ఫర్స్ పాల్గొన్నారు.



# సంపాదకీయం.. రాజకీయ విలువలు లేని నేతలు !

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్ల సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్దాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్‌ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి



దిగుతున్నారు. తన హయాంలో జరిగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్‌ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్ధాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహా యింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్దత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బిఆర్‌ఎస్‌లో చేరగా దానిని బిఆర్‌ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు.అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. ఏ పార్టీకి కూడా సిద్దాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్దత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. చివరకు సుప్రీంకోర్టు బాల్‌ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిని వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్‌కు వీరవవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు. అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్దాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్ధాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి. పార్టీ ఫిరాయింపులు, అవకాశవాద రాజకీయాలపై ప్రజలు నిలదీయడం అలవాటు చేసుకోవాలి.

## ఆర్థిక వృద్ధిపై మొండి బకాయిలదెబ్బ

**- ఎగవేత దారుల్లో కనిపించని భయం**

**- సామాన్య ఖాతాదారులే బలిపశువులు**

**ముంబయి,సెప్టెంబర్26( వెలుతురు):**

పెద్దలు ఎగవేసిన మొత్తాల కారణంగా సామాన్యులకు గుదిబండగా మారింది. సామాన్యులు రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకర్లు పెద్దల అప్పులపై నోరు మెదపడం లేదు. మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యాంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. కొన్ని కేసుల్లో రుణగ్రహీతలను వదిలి బ్యాక్ అధికారులను బాధ్యులను చేస్తున్నారు.అక్రమ రుణాలకు సహకరించిన బ్యాంక్ అధికారులు మాత్రం ఊచలు లెక్కిస్తున్నారు. ఇలాంటి వారి భరతం పట్టే ఉపాయాలు ఆలోచించడం లేదు. తాజాగా బ్యాంకుల్లో దోపిడీ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాకట్టు బంగారాన్ని మాయం చేస్తున్నారు. నకిలీ బంగారంతో రుణాలు ఇప్పిస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నగదను మార్చేస్తున్నారు. ఇవి కొత్త తరహా మోసాలు బయట పడుతున్నాయి. సామాన్యుల రుణాల విషయంలో ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకులు పెద్దల విషయంలో మిన్నకుంటున్నారు. ఇకపోతే ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తతమని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండి బకాయిదారుల పేర్లను వెల్లడించాలని గతంలో సుప్రీం ఆదేశించినా ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండి బకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాబై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్తితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిర్వహణ వ్యయం పెరగడం, ప్రాజెక్టులకు తగు సమయంలో అనుమతులు లభించకపోవడం తదితర పరిణామాలు కంపెనీల చెల్లింపులపై ఒత్తిడిని పెంచాయి. ఇప్పటికే బ్యాంకులు మొండి బాకీల కింద కేటాయింపులు చేశాయని క్రిసిల్ రిపోర్టులో పేర్కొంది. తాజాగా మరో 20 శాతం పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నష్టాలను తట్టుకోవడానికి బ్యాంకులకు సరిపడ మూలధనం అవసరం ఉంటుంది.

**(ఆధ్యాత్మిక చింతన )**

## నిష్కామకర్మ !

**తిరుమల,సెప్టెంబర్26( వెలుతురు):**

యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమై పోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి. అందువల్ల తాహతుకు మంచి కోరికలను కోరుకుంటే సమస్యలు చుట్టుముడతాయి.

## విమర్శలతో పాపాలను కడక్కోలేరు

**- ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్26( వెలుతురు):**

బిఆర్‌ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకున్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్‌ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్‌ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల



కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందేరాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీ-యాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగుండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్‌ఎస్ నేతలు తెలుసుకోవాలి. కవత పార్టీ నుంచి వెళ్లడానికి, ఆమె చేస్తున్న విమర్శలకు ముందు సమాధానం చెప్పాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.

## సీమ సమస్యలపై నాన్చివేత

**- వెనకబాటుకు అందరూ బాధ్యులే**

**కడప,సెప్టెంబర్26( వెలుతురు):**

సీమ ప్రజల కష్టాల కన్నీళ్లు ఈనాటివి కావు. పాలకవర్గాల దగా చరిత్రా ఇప్పటిది కాదు. నాటి పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాల అమలుతో మొదలుపెడితే, నిన్న మొన్నటి రాష్ట్ర విభజన ప్రహసనం వరకు సీమ జిల్లాలకు పాలకులు రిక్తహస్తాలనే చూపించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రకటన కొంత ఊరటనిచ్చేదే అయినా..సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. అదే సీమ వెనకబాటును పారదోలుతుందని ఇక్కడి వారు అంటున్నారు. పలువురు నేతలు ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించినా, ముఖ్య మంత్రులను, కేంద్ర మంత్రులను అందించినా సీమ ముఖచిత్రం మారడంలేదు. రాష్ట్ర విభజన తరువాతైనా తమ కష్టాలు తీరుతాయని, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లభిస్తుందని భావించిన ప్రజానీకానికి తీవ్ర నిరాశనే మిగిల్చింది. గత ఐదేళ్ల జగన్ పాలనలోనూ ఎలాంటి పురోగతి కనిపించలేదు. రాయలసీమలో వెనకబాటు నిర్మూలనకు గత ఐదేళ్లలో తీసుకున్న చర్యలు శూన్యం. పాలకుల వైఖరి కారణంగా నిరసన గళాలు వినిపస్తున్నాయి. విభజన తరవాత కూడా సీమకు న్యాయం జరగడం లేదన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. రాష్ట్ర జనాభాలో 30 శాతం, విస్తీర్ణంలో 40 శాతం ఉన్న సీమపై నిరసనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా సాగునీటి, పారిశ్రామిక రంగం పురోగమించక పోవడం వల్ల నిరుద్యోగ యువతలో ఆందోళన పెరుగుతోంది. చంద్రబాబు, జగన్ సిఎంలుగా ఉన్నా సీమకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. అయితే గతంతో పోలిస్తే ఇప్పుడు సీమకోసం కొంత ప్రత్యేక శ్రద్ధ కనిపిస్తోంది. సిఎం చంద్రబాబు సీమలో పరిశ్రమల కోసం కృషి చేస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ హయాంలో కడప ఉక్కు ఫ్యాక్టరీకి దిక్కు లేకుండా పోయింది. ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. నీటి వనరులకు మోక్షం దక్కడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతను తాను దత్తత తీసుకున్నానని ప్రకటించిన సిఎం చంద్రబాబు, విభజన తరవాత కూడా అనంతపై ప్రత్యేక దృష్టి పెట్టానని చెప్పినా పెద్దగా ఫలితం కనిపించ లేదు. ఒకప్పటి రతనాల సీమ ఇప్పుడు నిత్య దుర్భిక్ష సీమగా మారడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్న నిరసనలు వినిపిస్తున్నాయి. ప్రాధాన్యత సంగతి అటు ఉంచి విభజన సమయంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి అంటూ ఇచ్చిన హామీ అమలుకూ దిక్కులేని స్థితి ఏర్పడింది. పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు ఎప్పుడు కార్యరూపం లోకి వస్తాయో అంతుపట్టకుండా మారింది. ఎన్నికలప్పుడు పాలక వర్గాలు అరచేతిలో చూపించే స్వర్గం సామాన్య ప్రజానీకానికి ఎండమావి గానే మిగిలిపోయింది. ఊరించే నీటి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి సాగుతూనే ఉన్నాయి. ప్రత్యేక ప్యాకేజీలు, అభివృద్ధి పథకాలు కాగితాలకే పరిమిత మయ్యాయి. రైతుల కడగండ్లకు అంతులేకుండా పోతోంది. ఉన్న ఊరిలో పనులు లేక, బతకడానికి మరో మార్గం లేక వలసపోతున్న వ్యథా



భరిత దృశ్యాలు సీమ జిల్లాల్లో అడుగడుగునా కనిపిస్తున్నాయి. అనంత,కడప తదితర జిల్లాల నుంచి వేలాదిగా కూలీ పనులకు వసలపోతూనే ఉన్నారు.నిర్లక్ష్యంపై అడపాదడపా వామపక్షాలు ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అప్పుడెప్పుడో ప్రారంభమైన హంద్రీ-నీవా, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుల ఫలితాలు ప్రజలకు ఎప్పుడందు తాయో తెలియని స్థితి. ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టులపై మరికొంత శ్రద్ధ చూపిస్తే కొంతమేరకైనా సీమ ప్రజల జలార్తి తీరే అవకాశం ఉంది. తక్షణ ప్రాధాన్యత ఉన్న వీటిని విస్మరించారు. హడావిడిగా నిధులు కేటాయించడం పాలకుల హ్రస్వ దృష్టికి, స్వార్థ ప్రయోజనాలకు నిదర్శనంగా భావించాలి. తుంగభద్ర హెచ్ఎల్‌సి, పెన్నా- అహోబిలం, తెలుగుగంగ ప్రాజెక్టుల పట్ల వీరిది చిన్నచూపే. సీమలో ప్రవహించే చిన్నాచితకా వాగులు, వంకల్లోని నీటిని సద్వినియోగం చేయాలన్న ఆలోచనగానీ, అటువంటి ప్రతిపాదనలు గానీ రాష్ట్ర సర్కారు చేయడం లేదు.

## కర్ణాటక డిఫెన్స్ 70 మద్యం బాటిల్స్ స్వాధీనం ఇద్దరు అరెస్టు



**బషీర్బాగ్ వెలుతురు 26 సెప్టెంబర్ :**
కర్ణాటక నుంచి డిఫెన్స్ మద్యం బాటిళ్లను బస్సు ద్వారా హైదరాబాద్ దిగుమతి చేసుకోని అమ్మకాలు సాగిస్తున్న ఇద్దరి వ్యక్తుల నుంచి 70 బాటిళ్లను ఘటేస్కర్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ రవి సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటకకు చెందిన శివ శంకర్‌రెడ్డి అనే వ్యక్తి చెంగిచెర్ల ప్రాంతంలోని గోగికర్ విజయ్ భాస్కర్‌కి బస్సులో పంపిస్తాడు.చెంగిచెర్ల క్రాస్ రోడ్డు సమీపంలో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో మెడం రవి అనే వ్యక్తి వద్ద మద్యం బాటిల్ లభించింది. దాన్ని పరిశీలిస్తే.. కర్ణాటక డిఫెన్స్ బాటిల్ కావడంతో ఈ బాటిల్ ఎక్కడ నుంచి కొనుగోలు చేశావని ప్రశించగా విజయ భాస్కర్ పేరు చెప్పాడు.మైత్రి ఇడోస్ ఇజ్జాపూర్ ఉన్న విజయ్ భాస్కర్ ఇంట్లో సోదాలు నిర్వహించగా 69 మద్యం బాటిళ్లు లభించాయని సీఐ రవి తెలిపారు. ఈ ఇద్దరితోపాటు కర్ణాటక నుంచి మద్యం సరఫరా చేసే శివ శంకర్ రెడ్డిపై కూడ కేసు నమోదు చేశారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరాలకు స్ఫూర్తి దాయకం

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్ వెలుతురు 26 సెప్టెంబర్:**
వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఖ్ విలేజ్ దోభీఘాట్ లో రజకసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బానిస బతుకులకు,వెట్టిచాకిరికి, భూస్వాములు,జమిందారుల దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాడిన తీరును కొనియాడారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ కలిగిన మహిళ అని, భూస్వాములు జమీందారుల ఇళ్లల్లో బలహీన వర్గాల మహిళలు వెట్టి చాకిరి చేసేవారని ఆ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ గారు పోరాడారని చెప్పారు. రైతులు తాము పండించిన పంటను జమీందారులు, భూస్వాములు, దళారులు చెప్పిన రేటుకే అమ్ముకోవాల్సి వచ్చేదని, దానితో రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యేవారని, ఆ దోపిడీకి వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం చేశారని, ఆమె పోరాటపటిమ నేటి తరాలకు స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చాకలి ఐలమ్మ గారి ప్రాధాన్యతను గుర్తుంచుకుని, భావి తరాలకు వారి ఖ్యాతిని తెలియజేయడం కోసం కోఠి లోని మహిళా యూనివర్సిటీకి వారి పేరు పెట్టి " చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ" గా నామకరణం చేశారని, ఇది చాకలి ఐలమ్మ గారి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధని తెలిపారు. ఈ జయంతి కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సి ఇ ఓ మధుకర్ నాయక్ గారు,కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, రజకసంఘం నాయకులు సోమన్న,కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి లోని పోచమ్మ గుడిలో నవరాత్రుల సంబరాలు



**కంటోన్మెంట్ వెలుతురు 26 సెప్టెంబర్:**
బోయిన్ పల్లి బాపూజీ నగర్ నల్ల పోచమ్మ దేవాలయంలో నవరాత్రుల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఈరోజు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ప్రార్థించి అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, మారుతి గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రముఖ రచయిత కొంపెల్లి వెంకట్ గౌడ్ మృతి పట్ల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దిగ్భ్రాంతి



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
తెలంగాణ ఉద్యమకారుడు,నల్గొండ బిడ్డ, కవి, రచయిత కొంపెల్లి వెంకట్ గౌడ్ మృతి పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆయన ప్రత్యేక తెలంగాణ, సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర, వొడువని ముచ్చట, ఆలోచనలు వంటి బహుజన చైతన్య రచనలు చేశారనీ గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మంత్రి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెంకట్ గౌడ్ స్వస్థలం ఉమ్మడి నల్గొండ జిల్లా మునగాల మండలం కలుకోవ గ్రామం. నల్గొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ, కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఇంగ్లిష్ పూర్తిచేశారు.

# భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ

**- చాకలి ఐలమ్మ స్ఫూర్తితో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకుందాం**

**- బీసీ నేత లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
దొరల పెత్తనాన్ని,వారు అరాచకాలను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఆమె 130వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కృషిచేసిన వీరవనిత నిప్పు కణిక చాకలి ఐలమ్మ అని ఆమె కుటుంబం పాలకుర్తి మండలంలో మల్లంపల్లి దొరల వద్ద కొంత భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తుండగా ఈ విషయం విస్నూరు దేశ్ముక్ దొర అయినా రామచంద్రారెడ్డికి కోపం తెప్పించింది వెట్టి చాకిరి చేసే ఐలమ్మ కుటుంబం సొంతంగా భూమిని సాగు చేయడం నచ్చని దొరలు పంట పొలాలపై విస్నూరు దేశ్ముఖ్ కు సంబంధించిన కిరాయి గూండాలు దాడులు నిర్వహించి ధాన్యాన్ని స్వాధీన పరుచుకున్న క్రమంలో ఆంధ్ర మహాజన సభ కార్యకర్తలు ఐలమ్మకు అండగా నిలిచి గ్రామస్తుల సహాయంతో కిరాయి రౌడీలను తరిమికొట్టి భూ పోరాటానికి ఐలమ్మ నాంది పలికారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో స్థానిక సంస్థలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించుకుందామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య గజ్జ మహేష్ చాకలి బాలయ్య పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తి ఐలమ్మ జీవితం

## బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. లక్ష్మణ్.



**బషీర్ బాగ్ వెలుతురు 26 సెప్టెంబర్ :**
భూమికోసం భుక్తి కోసం బానిస బతుకుల విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ సాయుధ పోరాటం చేసిందని నిజాం నవాబుకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ అన్నారు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రజక సెల్ అధ్యక్షులు మల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఐలమ్మ130 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కౌలుకు తీసుకొని తాను పండించిన పంటను దేశముఖ్ రేపాక రామ్ చంద్రరెడ్డి తన అనుచరులతో ధాన్యాన్ని దొంగతనంగా తరలించుకొని పోవడానికి ప్రయత్నించగా వారిని ఎదిరించి తరిమికొట్టిన వీరనారి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ చేసిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని అన్నారు. బాంచన్ కాల్మొక్త అన్న బానిస బ్రతుకుల నుండి బడుగులను విముక్తి చేసిన వీరవనిత ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ఐలమ్మ జీవితాన్ని విద్యార్థులకు పాఠ్యాంశాలుగా చేర్చాలని హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏదైనా జిల్లాకు ఐలమ్మ పేరును నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ బుర్ర నరసయ్య గౌడ్ ఆకారం రమేష్ సురేందర్ యాదవ్ కిరణ్ గౌడ్ కరణ్ శైలేందర్ శ్రీనివాస్. నర్సింగ్ చందు సంజయ్ గనాటే సంపత్ హైమా రెడ్డి ప్రసన్న లక్ష్మీ ప్రసన్న ప్రియా కావ్య కిరణ్మయి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయ ప్రతీక - బతుకమ్మ

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
తెలుగు భాషా చైతన్య సమితి, శ్రీ త్యాగరాయ గానసభ,నక్క వెంకటమ్మ యాదవ్,నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్ర వారం నాడు శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ కవి, విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి అధ్యక్షతన దసరా సమ్మేళనం ఘనంగా







జరిగింది. ఈ సందర్భంగా బతుకమ్మ తెలంగాణ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని , దాని పవిత్రతను కాపాడవలసిన బాధ్యత కవులు,రచయితల పైన ఉందని రామకృష్ణ చంద్రమౌళి అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య మసన్న చిన్నప్ప , ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మాట్లాడుతూ , దసరా పండుగ రాజ్యాన్ని రక్షించే క్షత్రియులు తమ బాధ్యత గుర్తు చేసుకొని మంచి పరిపాలన అందించేందుకు సూచనచేసే పెద్ద పండగ అని, వేదాలు , ఉపనిషత్తుల ప్రకారం ఈ పండుగ ఆధ్యాత్మికను సంతరించుకుని ఉందని అన్నారు. డా. నమోజు బాలాచారి,తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి మాట్లాడుతూ , తెలంగాణ ప్రభుత్వం తరపున సాకిత్య కార్యక్రమాలు నిర్వహిస్తు కవులకు ,కళాకారుల ప్రతిభను గుర్తించి వారికి పురస్కారాలు అందిస్తున్నామని చెప్పారు. తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు పి. బడే సాబ్ సభ సమన్వయకర్త మాట్లాడుతూ , గత పుష్కర కాలంగా మారుమూల ప్రాంతాలలో ఉన్న ఎందరో కవులని,కళాకారుల ప్రతిభను గుర్తించి వారిని గౌరవించి కళామ తల్లికి సేవ చేస్తున్నామని అన్నారు. సభ ప్రారంభానికి ముందు డా. రాధా కుసుమ నిర్వహణలో విజయ దశమి అంశం పై కవి సమ్మేళనం జఅరిగింది. దసరా సమ్మేళనం సందర్భంగా వివిధ రంగాలలో ప్రముఖులైన రామకృష్ణ చంద్రమౌళి, పాలడుగు సరోజినీ దేవి,పరిమి వేంకట సత్య మూర్తి, మేడిశెట్టి వెంకటేశ్వర్లు,ఉషా రాణి లకు పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. నక్క శ్రీనివాస యాదవ్,గంటా మనోహర్ రెడ్డి, పి. వి.పి అంజనీ కుమారి, చీదెళ్ళ సీతా లక్ష్మీ ,అర్థం చంద్ర ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అడవి పశువులను తరలించి రైతుల పంటలను కాపాడాలి

**- మీరు తరలిస్తారా మమ్ములను తరలించుకోమంటారా**

**- బండాలేముర్ గ్రామం మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ**

**- డి ఆర్ ఓ కు వినతి పత్రం**

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 26:**
మంచాల మండలం బండలేముర్ గ్రామంలోఅడవి పశు వులుఎక్కువై రైతులపంటపొలాలనునాశనంచేస్తున్నాయని వాటిని ప్రభుత్వ ఇక్కడ నుండి తరలించాలని కోరుతూ గురువారం రంగారెడ్డి జిల్లా డిఆర్ఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బండలేమూర్ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ గ్రామంపరిసర b ప్రాంతంలో పశువుల బెడద ఎక్కువైందని దీని కారణంగా పది సంవత్సరాలుగా రైతులు పంటలను పందించుకునే పరిస్థితి లేకుండా అయిందని అన్నారు గ్రామంలోని అనేకమంది రైతులు తమ పంటపొలాల్లో పశువుల బెడదతో b పంటలు వేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం b చేశారు గత పది సంవత్సరాలుగా పంటలు వేసుకోలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు రాత్రిపూట పశువుల బెడద నుండి పంటలను కాపాడుకోవడానికి రాత్రనకా పగలనకా కాపు కాసిన రక్షణ లేకుండా పోతుంది10 సంవత్సరాలుగా 100 పశువుల దాకా ఉన్నాయని వాటివలన పంటలు వేసుకోలేకపోతున్నాము తమ పొలాల్లో పంటలు వేయకుండా బీడులుగా మారి ప్రభుత్వము నుంచివచ్చే రైతుభరోసా పథకం కూడా వర్తించడంలేదని అన్నారు రైతుభరోసా అందకపోయినా కనీసం పంట పండించుకొని కూట గడుపుకుందామన్న పరిస్థితి లేకుండా పోయింది. అట్టి పశువులను ఇక్కడి నుండి తరలించాలని పలుమార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు కావున ఇప్పటికైనా అక్కడి పశువులను ఇక్కడి నుండి తరలించి గోషాలకా ఇతర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నాము ఒకవేళ ప్రభుత్వ అధికారులు తరలించని యెడల రైతులు తరలించుకోవడానికి అనుమతి అయినా ఇస్తే వాటిని మేమే



తరలిస్తామని అన్నారు వారం రోజుల్లో ఇక్కడి పశువులను తరలించకపోతే వాటిని మేమే తరలిస్తామని చెప్పారు డిఆర్ఓ అందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని తరలించడానికి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారని ఆయన చెప్పారు ఈకార్యక్రమంలో రైతులు జంగయ్య బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు

## నవ యువక రజక సంఘం నిర్వహించిన సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలు



**బషీర్బాగ్ వెలుతురు 26 సెప్టెంబర్:**
చాకలి ఐలమ్మ 130 జయంతి అంబర్పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ ఎమ్మెల్సీ ఎల్ రమణ , కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి , కన్నా రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## ఆరుట్ల వేణుగోపాలస్వామి భజన మండలి దేవి దుర్గమాత మడపం వద్ద మహాకుంకుమ అర్చన కార్యక్రమం



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 26:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో దేవి దుర్గమాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేణుగోపాల స్వామి భజన మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపంలో మహా కుంకుమఅర్చన కార్యక్రమంనిర్వహించారు ఈకార్యక్రమానికి మహిళలు పెద్దఎత్తున హాజరై కుంకుమఅర్చన కార్యక్రమంలోపాల్గొని విజయవంతం చేశారుకార్యక్రమంలో వేణుగోపాల స్వామి భజన మండలి సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు


## బీసీ రిజర్వేషన్ల పెంపుకు జీవో నం.9 జారీ చేయడం పట్ల బీసీ నేత లింగంగౌడ్ హర్షం



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల పెంపు గురించి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 జారీ చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హర్షం ప్రకటించారు.

# ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**- జయంతి సందర్భంగా కెటిఆర్ నివాళి**



**హైదరాబాద్,సెప్టెంబర్26( వెలుతురు):**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ఐలమ్మ ప్రతీక అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు– చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయమని ఎక్స్ వేదికగా వెల్లడించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి (చిట్యా) ఐలమ్మ గారు ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక. భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు– చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయం. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ప్రపంచానికి చాటే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఐలమ్మ గారి జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారు. పాలకుర్తి మార్కెట్ యార్డుకు ఐలమ్మ పేరు పెట్టారు. చిట్యాల ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు' అని కేటీఆర్ టీవట్ చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 26**
మండలంలోని,ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నల్ల సుమన్ నాలుగు రోజుల క్రితం భువనగిరిలో ద్విచక్ర వాహనంపై నుండి ప్రమాదవశాత్తు కింద పడి గాంధీ హాస్పిటల్లో చికిత్స పొందుతు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఏమెల్యే వేముల వీరేశం బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాలమణినరసింహ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, మాజీ ఉప సర్పంచ్ గర్దాసు సురేష్, మందడి గోపాల్ రెడ్డి, గర్దాసు రాఘవులు, శివగళ్ల ముత్యాలు, గండు సత్యనారాయణ, మంటి మల్లేశం, నల్ల ఎల్లేష్, బంగారిగళ్ల ధనుష్, శివగళ్ల జ్ఞానేశ్వర్, పబ్బు మంచేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 26**
మండల కేంద్రంలోని పాత బస్ స్టేషన్ వద్ద దేవి శరన్నవరాత్రి దుర్గ మాత పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని పూజలు చేసి దుర్గామాత ఆశీస్సులు రామన్నపేట పట్టణం పై మరియు జనం పెల్లి గ్రామం పై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గామాతను వేడుకోవడం జరిగింది. జనం పెల్లి గ్రామంలో దుర్గామాత వద్ద పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్. మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, ఎండి అమీర్, మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య, నాయకులు ఆవుల శ్రీధర్, ఎండి అజాజ్, బొల్లం సతీష్, జాల అమరేందర్ రెడ్డి, నల్ల సైదులు, బాసాని రాజు, కల్లూరి నరేష్, వంగాల సంపత్, గట్టు శేఖర్, తంగేడి పల్లి బాబు, వంగాల గోవర్ధన్, వంగాల బాబు, గణేష్, స్వామి, శ్రీను, చందు, సాయి, రామలింగం, మింటు, దుర్గామాత భవానీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జగన్ పై బాలకృష్ణ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

**- వైఎస్ఆర్సిపి యాదాద్రి జిల్లా అధ్యక్షులు వడ్లోజు వెంకటేష్ డిమాండ్**

**- సినీ నటుడు బాలకృష్ణ వ్యాఖ్యలకు నిరసనగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో గుట్టలో నిరసన**



**యాదగిరిగుట్ట , సెప్టెంబర్ 26, ( వెలుతురు న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై సినీ నటుడు ఏపీ ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని, ఆయన వాటిని తక్షణమే ఉపసంహరించుకొని బాలకృష్ణ జగన్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని వైఎస్ఆర్సిపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వడ్లోజు వెంకటేష్ అన్నారు. జగన్ పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం యాదగిరిగుట్టలో ఆయన ఆధ్వర్యంలో బాలకృష్ణ దిష్టిబొమ్మను బస్టాండ్ వద్ద దగ్ధం చేసి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వడ్లోజు వెంకటేష్ మాట్లాడుతూ జగన్ పై బాలకృష్ణ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని అన్నారు. గతంలో నటుడు బాలకృష్ణ బెల్లంకొండ సురేష్ కేసులో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు అప్పట్లో దివంగత మహానేత వైయస్సార్ ఆయనను కాపాడారని, ఆ విషయాన్ని నటుడు బాలకృష్ణ మర్చిపోవడం సరికాదని అన్నారు. ఆనాడు దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన మేలు వల్లనే నటుడు బాలకృష్ణ బయటపడ్డారని అన్నారు. వైయస్సార్ కుటుంబం వల్ల జరిగిన మేలును మర్చిపోయి ఇష్టం వచ్చినట్లు జగన్ పై మాట్లాడితే ఊరుకోమని అన్నారు. ఇప్పటికైనా ఆయన తక్షణమే జగన్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని జగన్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా వారు బాలకృష్ణ దిష్టిబొమ్మను దహనం చేసి బాలకృష్ణ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్వ కొలను సతీష్, రాము, ములుగు రాములు , కే రమేష్, వెంకటేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పీపీ వెంకటరమణకు అభినందనల వెల్లువ



**వెలుతురు, కల్వకుర్తి సెప్టెంబర్ 26 :**
కల్వకుర్తి సబ్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన అడ్వకేట్ కోట్ల వెంకటరమణ ముదిరాజ్ సంఘం సభ్యులు అభినందించారు. 26 ఏళ్ల న్యాయవాద అనుభవంతో మూడు సంవత్సరాల పాటు పీపీగా సేవలందించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, రామకృష్ణ, సుధాకర్, విజయభా స్కర్, శ్రీను, సురేష్, శివప్రసాద్, రమేష్, గణేష్ పాల్గొన్నారు.

## రామన్నపేట మండలంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలి

**- సిపిఎం ఆధ్వర్యంలో ఆర్ &బి కార్యాలయం ముట్టడి-వంటా వార్పు.**

**- డిఈ హామీతో ధర్నా విరమణ.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 26**
మండల వ్యాప్తంగా ధ్వంసమై గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్ల గుంతలను వెంటనే పూడ్చి నూతన రోడ్ల నిర్మించాలని ప్రజల తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్త రోడ్ల సమస్యలపై ఆర్ &బి కార్యాలయం ముట్టడి



నిర్వహించడం జరిగింది. గ్రామాల నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై బారీ బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక మండల కేంద్రంలో ఉన్న కార్యాలయం ముట్టడించి అక్కడే వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ మండలంలో ప్రధాన రోడ్లైన రామన్నపేట -అమ్మనబోలు, రామన్నపేట వయా కక్కిరేణి, ఎన్నారం,రామన్నపేట–పెద్దకాపర్తి ప్రధాన రహదారులైన గుంతల మాయమై ప్రయాణాలు నరకగూపంగా మారుతున్నాయని. గత పది సంవత్సరాల క్రితం వేసిన రోడ్ల తప్ప కొత్తగా వేసింది లేదని అన్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే ప్రధాన రోడ్ల పట్ల అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి సరైనది కాదని తీవ్రంగా 10లు ఎదుర్కొంటున్న సమస్య పట్ల ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధ్వంసమైన రోడ్ల మూలంగా ఆర్టీసీ బస్సులు నడవక విద్యార్థులు చదువుకోలేక విద్యకు దూరమవుతూ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారని అన్నారు. అనేక పర్యాయాలు ప్రజలు నిరసన కార్యక్రమాలు నిర్వహించి వినతులు అందించిన ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని వాపోయారు. తీవ్రమైన ప్రజా సమస్యల దృష్టిలో పెట్టుకొని వెంటనే యుద్ధ ప్రాతిపదికన ధ్వంసమైన రోడ్లను మరమ్మత్తులు చేయాలని లేని పక్షంలో వేలాది మందితో కలెక్టరేట్ ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నా చేస్తున్న ఆర్ అండ్ బి కార్యాలయం ముట్టడి నిర్వహించి వంటావార్పు చేస్తున్న సిపిఎం శ్రేణులను స్థానిక పోలీసులు ఎస్ఐ చొరవతో సరిదిచెప్పి అనంతరం ఆర్&బి డిఈ సురేందర్ కు వినతి పత్రం అందించడం జరిగింది. డిఈ హామీతో ముట్టడి విరమించడం జరిగింది. వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, జంపాల అండాలు, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, వేముల సైదులు, ఎండి రషీద్,అవనగంటి నగేష్, తొలుపునూరి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్,శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్,శానగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,పావిరాల మత్యగిరి,ఆవనగంటి రవీందర్,గోగు లింగస్వామి,ఎసఎఫ్ ఐ మండల కార్యదర్శి గంగాదేవి అంజయ్య,జోగుల ధనలక్ష్మి,బొడ్డుపల్లి సంధ్య,ఎర్ర రవీందర్, తొలుపునూరి చంద్రశేఖర్, గంటెపాక శ్రీకృష్ణ, పృధ్వి,జనపాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 26**
మండలం ఇస్కిల్లా గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పైళ్ల ప్రతాపరెడ్డి అనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని, మనోధైర్యం కల్పించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన పైళ్ల సత్యనారాయణ రెడ్డి అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా అతనిని కూడా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, సాల్వేర్ అశోక్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, మాజీ సర్పంచ్ బందెల యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పైల వెంకటరెడ్డి, నాయకులు సుర్కంటి నర్సిరెడ్డి, కావటి లింగయ్య, పోషబోయిన భద్రయ్య, వల్లమల్ల అశోక్, ఎడ్ల సురేష్, నల్ల సైదులు, దడిపల్లి మహేష్, సిద్ధగోని శీను, సుర్కంటి నరేందర్, గురుసే సతీష్, నవీన్, కళ్లెం స్వామి, కర్రె శీను తదితరులు పాల్గొనడం జరిగింది.

## సామూహిక కుంకుమర్చనలు

**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 26:**
దేవినవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్ ఆవరణం లో యువత ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలల్లో ఐదవ రోజూ శు



క్రవారం మహాలక్ష్మి అవతారం లో దర్శనం ఇచ్చారు ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళీధర చార్యులు హరిప్రియ దంపతులచే వేద మంత్రా ఉచ్చారణ తో ఘనంగా అమ్మవారిని మహాలక్ష్మి అవతారం లో అలంకరించారు. పూజ



కార్యక్రమంలో శాగం నాసర్ రెడ్డి కీర్తి దంపతులచే నిర్వహించి అన్నతరం సుమారు యాభై మంది మహిళలచే సామూహిక కుంకుమర్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విగ్రహ దాత వెన్నపూసల శ్రీనివాస్ రెడ్డి పుష్ప దంపతులు అలంకరణ దాత చవ్వ శ్రీనివాస్ రెడ్డి సంధ్య దంపతులు మంగమ్మ రమణ సుమతి సునీత హేమలత శ్రీలత పిట్టల మాదవి పాసపులేటి జ్యోతి కమిటీ సభ్యులు గోపిక్రిష్ణ గోపునాథ్ ప్రశాంత్ నితిన్ సందీప్ చెన్నకేశవ రెడ్డి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చారకొండ మండలం జూపల్లి ఉమ్మడి మాజీ ఎంపిటిసి నృపాల్ నాయక్



**వెలుతురు, కల్వకుర్తి సెప్టెంబర్ 26 :**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల రానున్న 3 రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని చారకొండ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జూపల్లి ఉమ్మడి మాజీ ఎంపిటిసి నృపాల్ నాయక్ సూచించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో చారకొండ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ స్థంబాల వద్దకు, ఇంట్లో ఎలక్ట్రిక్ వస్తువుల నుంచి విద్యుత్ ప్రమా దాలు జరగకుండా చూడాలన్నారు.ప్రజలు, రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే ఇండ్ల నుండి బయటకు రావా లని, విద్యుత్ స్థంభాలు, వైర్ల కు దూరం గా ఉండాలని తెలిపారు. అత్యవసరమై న పరిస్థితులు ఏర్పడితే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## జహీరాబాద్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ మడివాల రజక సంఘం ఆధ్వర్యంలో ప్రజా యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతిను డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా సంఘం సభ్యులు, నాయకులు, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులుగా బక్కన్న, చంద్రశేఖర్ మడివాల తదితరులు నేతృత్వం వహించగా, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశం, కోశాధికారులుగా పస్తాపూర్ రవి, రంజోల్ లక్ష్మణ్ సేవలు అందించారు. జహీరాబాద్ మీడియా ప్రతినిధి రాజు, బీజేపీ సోషల్ మీడియా ప్రతినిధి సంతోష్, చాకలి నరసింహులు, ఇతర రజక సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ...గతంలో ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ, ప్రస్తుతం ఆ కార్యక్రమాలు ఆగిపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వమే ఐలమ్మ జయంతిని అధికారికంగా జరపాలని, రజక సంఘానికి చెందిన 500 ఓటర్ల సమూహం నివసిస్తున్న జహీరాబాద్ ప్రాంతంలో ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రజక వర్గాన్ని ఎస్సీ రిజర్వేషన్లలో చేర్చే ప్రక్రియలో వేగం తేవాలని, ఈ వర్గం అభివృద్ధికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డీ నరసింహులు, శ్రీకాంత్, శ్రీహరి, బసవరాజ్ చౌదరి, రాము, టైలర్ పాండు, రంజాన్ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కోశాధికారి రవీందర్, పస్తాపూర్ రవీందర్, రంజోల్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### రామన్నపేట సుభాష్ సెంటర్లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుక




**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 26**
మండల రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు కొండూరు శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర రజక సంఘం కమిటీ సభ్యులు ఆనగంటి స్వామి. జిల్లా రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య. మండల కమిటీ సభ్యులు ఫోన్న ఉప్పలయ్య, నడిగోటి రమేష్, పట్టణ అధ్యక్షులు మాంద్ర లింగయ్య, వివిధ గ్రామాల రజక సంఘాల అధ్యక్షులు నడిగోటి పాండు, పొట్ల చెరువు శంకరయ్య, గుండెపురి యాదయ్య, ఎలిమినేటి యాదయ్య, పొట్లచెరు నాగయ్య, దామనూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం రాత్రి కురుస్తున్న భారీ వర్షానికి గురువారం రోజున హిమాయత్ నగర్ రెడ్డి విజన్ లోని ఆయిల్ సీడ్స్ కాలనీలో పెద్ద చెట్టు వీరికి కిందే పాడే పరిస్థితిలో ఉండడం గమనించి స్థానిక కార్పొరేటర్ మహాలక్ష్మి రామానుగౌడ్ వెంటనే ఎలక్ట్రిసిటీ అధికారులను పిలిచి కరెంటు ఆఫీస్ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ వాళ్లతో కలిసి ఆ చెట్టును తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు అనూప్ చోటు భాయ్ ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**

### రెండు లక్షల 50 వేలు ఎల్ వో సి చెక్కులు అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 26**
2,50,000 ఎల్ వో సి చెక్కును అందజేసిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కొమ్మయిగూడెం గ్రామానికి చెందిన బెల్లి ఎల్లయ్య అనారోగ్యంతో నిమ్స్ హాస్పటల్ చికిత్స పొందుతున్న వారికి మంజూరైన రెండు లక్షల యాభై వేల రూపాయలు రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు నకిరేకల్ క్యాంప్ ఆఫీసులో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్మాయిగూడం గ్రామ శాఖ అధ్యక్షులు మోటే మారయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగు ఆనంద్, గోపగోని సహదేవ్, బాలగోని గణేష్, వనం చంద్రశేఖర్, బెల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

### కరెన్సీ నోట్లతో అమ్మవారికి అలంకరణ

**అమలాపురం,సెప్టెంబర్26( వెలుతురు):**
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోని కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంలో ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహాలక్ష్మీదేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారితో పాటు– ఆలయాన్ని భారీగా కరెన్సీ నోట్లతో అలంకరించారు. రూ.4,41,99,999 విలువైన కరెన్సీ నోట్లతో తీర్చిదిద్దారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటు–న్నారు.

# మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారు





**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 26 :** నారాయణఖేడ్ పట్టణ శివారులోని మనూరు క్రాస్ రోడ్ వద్ద గల శ్రీ చక్ర లలితా త్రిపుర సుందరి దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పంతులు పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజ్ శర్మల ఆధ్వర్యంలో ఐదవ రోజు సందర్భంగా శుక్రవారం అమ్మవారి అభిషేక కార్యక్రమం నిర్వహించగా నారాయణఖేడ్ పట్టణానికి చెందిన ఆరు జంటలు సతీ సమేతంగా, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి అనుపమ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి సహస్రనామావళి, కుంకుమార్చన, పుష్పాభిషేకం, ప్రత్యేక తులాభారం కార్యక్రమాలలో భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు భక్తులకు శ్రీ చక్ర లలితా త్రిపుర సుందరి అమ్మవారు మహాలక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# ఖేడ్ లో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 26 :** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ అంటూ ఆట పాటలతో సందడిగా గడిపారు. మహిళలు, ఉద్యోగులతో సబ్ కలెక్టర్ తో కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు.

# జహీరాబాద్ యువతికి గ్రూప్-1 లో ఘనవిజయం


**- డిప్యూటీ కలెక్టర్ హెూదా సాధించిన క్రిస్టినా ఇవాంజిలీన్...**

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన డీ.ఏ. క్రిస్టినా ఇవాంజిలీన్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రతిష్టాత్మక గ్రూప్-1 పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి డిప్యూటీ కలెక్టర్ హెూదాకు ఎంపికయ్యారు. క్రిస్టినా డీ. ఆనంద్, సుగుణ దంపతుల కుమార్తె. ఆమె ఎలూరి కిరణ్ కుమార్ సతీమణి. ప్రస్తుతం వెంకటేశ్వర కాలనీలో నివసిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..."ఈ విజయాన్ని నా కుటుంబ సభ్యులకు అంకితం చేస్తున్నాను. వారి తోడ్పాటు, ప్రోత్సాహం లేకుండా ఈ స్థాయికి చేరుకోలేను. ప్రతి ఒక్కరిలోను గ్రూప్-1 సాధించగల సామర్థ్యం ఉంది. క్రమశిక్షణ, దృఢనిశ్చయం, పట్టుదల ఉంటే ఏ విజయం సాధ్యం అవుతుంది." అని పేర్కొన్నారు. ఆమె విజయం కుటుంబ సభ్యులతో పాటు జహీరాబాద్ ప్రజలకు గర్వకారణంగా మారింది. యువతకు ఈ విజయం ప్రేరణగా నిలుస్తోంది.

# నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా జహీరాబాద్‌లో మహాలక్ష్మి దేవిగా అమ్మవారి దర్శనం




**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో నవరాత్రుల పర్వదినాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా నేడు (శుక్రవారం) ఐదవ రోజు సందర్భంగా ఎక్కెలి హిందూ ఉత్సవ సమితి - భవాని దీక్ష మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. DCMS కాంప్లెక్స్ ఆవరణలో, భవాని మందిర్ రోడ్డులో ఏర్పాటు చేసిన మాత మండపంలో అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 7:00 గంటల నుంచి 10:30 గంటల వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమాలు, యాగాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వందలాది మంది భక్తులు పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# పిరామిల్ కెమికల్ ఫ్యాక్టరీ వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు

**- త్రాగునీటికి నోచుకోని దిగ్వాల్ గ్రామం...**
**- కాలుష్యంతో ప్రాణాలు కోల్పోయిన సుమారు 9 మంది...**
**- నూతన ప్లాంట్ తక్షణమే నిలిపివేయాలి...**
**- ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం....**






**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని దిగ్వాల్ గ్రామంలో ఉన్న పిరామిల్ కెమికల్ ఫ్యాక్టరీ ప్రజల ఆరోగ్యాన్ని హానిచేస్తూ భారీగా కాలుష్యం పెడుతోందని, ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం ఆరోపించారు. శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...."అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన కర్మాగారాన్ని జాతీయ రహదారిపై దిగ్వాల్ గ్రామంలో ఏర్పాటు చేసి, వాయు మరియు నీటి కాలుష్యాన్ని విపరీతంగా పెంచుతున్నారు. ఈ కాలుష్య కారణంగా ప్రజలు క్యాన్సర్, కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారు. ఇప్పటివరకు ఈ కాలుష్య ప్రభావంతో సుమారు 9 మంది మరణించారు. రాత్రిపూట పైప్ లైన్స్ ద్వారా వాయువు విడుదల చేస్తూ, కలుషిత నీటిని భూమిలోకి వదలడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమయ్యాయి," అని విమర్శించారు. అలానే, దిగ్వాల్ ప్రజలు ఇప్పుడు తాగునీటి కొరతతో బాధపడుతున్నారని, పంటలు నాశనమవుతున్నాయని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ మండలికి ఎన్నో ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయిందని, ప్రజాభిప్రాయాన్ని పట్టించుకోకుండా అదే ఫ్యాక్టరీలో కొత్త ప్లాంట్‌కు అనుమతులు ఇచ్చారనడం దారుణమని మండిపడ్డారు. "కర్మాగార యాజమాన్యం, కాలుష్య నియంత్రణ అధికారులు కలిసి, ముట్టడి చేసి, మామూలు తీసుకుని అనుమతులు ఇచ్చినట్టు అనుమానం కలుగుతోంది. అధికార పార్టీ నేతల ఆశీస్సులతోనే ఇది జరుగుతోంది. తక్షణమే కొత్త ప్లాంట్ నిర్మాణాన్ని ఆపాలి, కాలుష్యం తగ్గించే చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు శివకుమార్, శికారి గోపాల్ పాల్గొన్నారు.

# రాజకీయ ప్రస్థానం మొదలు నేటివరకు పార్టీ మారని ఆదర్శ నాయకుడు

## 94 ఏళ్ల వయస్సులోనూ యువతరానికి మార్గదర్శిగా నిలుస్తున్న మాక్సుద్ అలీ...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:** రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి సుమారు 6 దశాబ్దాలు దాటుతున్న పార్టీ మారకుండా మొదటి రోజు నమ్మిన కాంగ్రెస్ పార్టీని ఆనాటి నుంచి నేటి వరకు సుమారు ఐదు దశాబ్దాలుగా పార్టీని మారకుండా నమ్మిన పార్టీనే పట్టుకొని ముందుకు సాగుతూన్న న్యాల్కల్ మండలంలోని హాద్నూర్ గ్రామానికి చెందిన విలక్షణ నియోజకవర్గ కాంగ్రెస్ రాజకీయ నాయకులు మొహమ్మద్ మాక్సుద్ అలి. రాజకీయంగా ఎన్నో ఒడికుడుదుకులు ఎదురైన ముక్తకంఠంతో ఎదురుకొని తనకు వ్యతిరేకంగా ఎన్నో కుట్రలు పార్టీలో చేసినప్పటికీ ఎదుర్కొని మండలంలో, గ్రామంలో చెరగని ముద్ర వేసుకుంటూ ముందుకు సాగినారు తప్ప ఎక్కడ వెనకడుగు వెయ్యలేదు. గతంలో న్యాల్కల్ మండలం నారాయణ ఖేడ్ నియోజకవర్గ పరిధిలో ఉన్నప్పుడు కూడా తన స్వీయ కష్టంతో పార్టీలో గుర్తింపు పొందారు. 2009 నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా న్యాల్కల్ మండలం జహీరాబాద్ కి కేటాయించగా జహీరాబాద్ నియోజకవర్గంలో కూడా పార్టీ విధేయునిగా ఉంటూ గ్రామం, మండల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతూ నిఖార్సయిన రాజకీయ నాయకుడిగా మాక్సుద్ అలీ ముందుకు సాగారు. గతంలో రెండుసార్లు గ్రామ సర్పంచిగా సేవలు అందించి హాద్నూర్ గ్రామాన్ని న్యాల్కల్ మండలంలోనే ఎక్కువ అభివృద్ధి చేసుకొని రాబోయే రోజుల్లో హాద్నూర్ గ్రామంలో పోలీస్ స్టేషన్, విద్యుత్ సబ్ స్టేషన్, కెనరా బ్యాంక్, సహకార సొసైటీ బ్యాంక్, ఉన్నత పాఠశాల అనంతరం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను నెలకొల్పేందుకు కృషి చేశారు. కుట్రల్లో భాగంగా ప్రత్యర్థులు ఎన్నో ఇబ్బందులు పెట్టి కుటుంబంలోనే కలహాలు సృష్టించినప్పటికి దానిని



సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు సాగారు. హాద్నూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే ఏ కార్యక్రమం కూడా ఆయన ప్రమేయం లేకుండా సాగదు అంటే ఆయన చేసే సేవలు, ఆయనకు ఉన్న పేరును సూచిస్తుంది. రాబోయే రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం వ్యూహాత్మకంగా ముందుకు వెళుతూ అభ్యర్థుల విజయం కోసన్ ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రస్తుత ఎంపీ సురేష్ షెట్కార్ తో అత్యంత సన్నిహిత సంబంధం ఉండటంతో పాటు అప్పారావు షెట్కార్, శివరాజ్ షెట్కార్ లు అనగా మూడు తారాలతో పనిచేశారు. రిజర్వేషన్లు ఏవి వచ్చిన దానితో సంబంధం లేకుండా అన్ని వర్గాల నుంచి మంచి వ్యక్తిత్వం సేవ చేసే వారికి ఎన్నికల్లో నిలబెట్టేందుకు సిద్ధం అవుతున్నారు. రాజకీయ ప్రస్థానం మొదలు ఇప్పటివరకు (75) సంవత్సరాలుగా పార్టీ మారకుండా యువతరానికి ఆదర్శంగా నిలుస్తూ స్వచ్ఛమైన రాజకీయం చేస్తున్నారు.

# బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 26:** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు దూలం కళ్యాణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాజా మాజీ మేయర్ సునీల్ రావు , ఓబీసీ నేతలు కరీంనగర్లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం అరాచక పరిపాలనకు వ్యతిరేకంగా తెగించి కొట్లాడిన వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. చాకలి




ఐలమ్మ పోరాట స్ఫూర్తిని , ఆదర్శాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో నగర మాజీ మేయర్ సునీల్ రావు ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు , మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఏన్నం ప్రకాష్ , రాపర్తి ప్రసాద్ ,ప్రవీణ్ , కటకం లోకేష్ , తొర్తి శ్రీనివాస్ , రవీందర్ ఉప్పరపల్లి శ్రీనివాస్ , సంపత్ ఈసంపల్లి మహేష్, ముదిగంటి కుమార్, అరవింద్ ,భరత్ వెంకటసాయి, ప్రవీణ్ ,అనుదీప్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ విలువలు, స్వావలంబనతో దేశాభివృద్ధి




**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 26:** రాజ్యాంగ విలువలు, స్వదేశీ, స్వావలంబనతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని గోపు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ సప్తగిరి కాలనీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కోదండ రామాలయం హాల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ వందేళ్లుగా రాజ్యాంగ బద్దంగా ఈ దేశ అభ్యున్నతి కొరకు పనిచేస్తుందని చెప్పారు. ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు ఆర్ ఎస్ ఎస్ చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ప్రధాన వక్త ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ గోపు శ్రీనివాస్ రెడ్డి , బస్తీ ప్రముఖ్ మధుసూదన్ రావు, రాజేష్, నగేష్ రెడ్డి మరియు స్వయంసేవకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారీ వర్షాల ప్రభావం

**- పలు విమానాల దారి మళ్లింపు**

**హైదరాబాద్,సెప్టెంబర్26( వెలుతురు):** తెలంగాణతో పాటు- హైదరాబాద్ నగరంలో కూడా వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వానల కారణంగా పలు విమానాలను దారి మళ్లిస్తున్నట్లు- శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కోల్‌కతా - హైదరాబాద్ ముంబై - హైదరాబాద్, పూణే నుంచి శంషాబాద్‌కు రావాల్సిన మూడు ఇండిగో విమానాలను విజయవాడకు దారి మళ్లించినట్లు- అధికారులు తెలిపారు. భారీ వర్షాల ప్రభావం ఇలాగే ఉంటే.. ఇంకా మరికొన్ని విమానాలను కూడా దారి మళ్లించే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే వానల కారణంగా విమాన రాకపోకలకు కూడా ఆలస్యం అవుతోందని చెప్పుకొచ్చారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందికి గురవుతున్నారు. విమానాల రాకపోకలకు ఆలస్యం, మళ్లింపు విషయాన్ని ప్రయాణికులు గమనించాలని శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు సూచించారు.

# బతుకమ్మకుంట ప్రారంభం వాయిదా

**హైదరాబాద్,సెప్టెంబర్26( వెలుతురు):** అంబర్‌పేటలో పునర్నించిన బతుకమ్మ కుంట ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశారు. వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం జరగాల్సిన కార్యక్రమాన్ని ఆదివారానికి వాయిదా వేశారు. హైదరాబాద్ నగరంలోని బాగ్ అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట ఆక్రమణకు గురైంది. పెద్దమొత్తంలో భవంతులు వెలిశాయి. మిగిలిన కొద్ది స్థలం కూడా కబ్జాదారుల చేతుల్లో ఉంది. దాన్ని వాహనాల పార్కింగ్ స్థలంగా వినియోగించుకునేవారు. ముళ్ల కంపలు, చెత్తాచెదారం వేసేవారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత బతుకమ్మ కుంట ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ దస్త్రాలను ఆధారాలుగా చూపారు. రంగంలోకి దిగిన హైడ్రా.. ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంది. అక్కడ ఎక్స్‌కవేటర్లతో తవ్వగా మీటరు లోతులోనే నీరు ఉబికివచ్చింది. దాదాపు రూ.7.15 కోట్లు- వెచ్చించి ఆధునికీకరణ పనులు చేపట్టింది. పిక్నిక్ స్పాట్‌గా తీర్చిదిద్దింది. చిన్న పిల్లలు ఆడేందుకు ఆటస్థలం, వృద్ధులు సేద తీరేందుకు బెంచీలు తదితరాలు ఏర్పాటు- చేసింది. చుట్టూ మెట్లతో కాంక్రీట్ గోడ కట్టింది. ప్రస్తుత వర్షాలకు కుంటలో నిండుగా నీరు చేరి జలకళ సంతరించుకుంది.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

**- తడిసి ముద్దయిన నగరం**

**- ఇబ్బందులు పడ్డ నగర వాసులు**

**- పటాన్‌చెరు వద్ద హైవేపై నిలిచిన ట్రాఫిక్**

**- కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్**

**హైదరాబాద్,సెప్టెంబర్26( వెలుతురు):**
హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. శుక్రవారం కూడా భారీ వర్షం కురుస్తుండటంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగం అప్రమత్తమైంది. ట్రాఫిక్ సమస్యలు, ప్రజల భద్రతా దృష్ట్యా వివిధ కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని సూచించింది. పరిస్థితిని అర్థం చేసుకొని సహకరిం చాలని కోరింది. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. మరోవైపు హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఛత్రినాక, తార్నాక, హబ్సిగూడ, నాచారం, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్, ప్రగతినగర్, ఆల్విన్ కాలనీ, చార్మినార్, యూకత్‌పురా, ఓయూ క్యాంపస్, హైదర్‌నగర్, బాచుపల్లి, వివేకానంద నగర్, చార్మినార్, చాంద్రయణగుట్ట, బహదూర్‌పురా, లాలాపేట్, మల్లాపూర్, ఉప్పుగూడ, బార్కస్, బషీర్‌బాగ్, అబిడ్స్, కోఠి సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మియాపూర్ మంజీరా పైపులైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మైహోం మంగళ మార్గంలో రైల్వే అండర్ పాస్‌లోకి వరదనీరు చేరింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మియాపూర్ మంజీరా పైపు లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మై హోం మంగళ మార్గంలో రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ వద్ద నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వరద నీటిలో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. దీంతో కార్యాలయాలకు వెళ్లాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

# ఓజి సినిమా టిక్కెట్ ధరల పెంపు వీల్లేదు

**- సింగిల్ జడ్జి ఆదేశాలను సమర్థించిన హైకోర్టు**




**హైదరాబాద్,సెప్టెంబర్26( వెలుతురు):**
పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన 'ఓజీ' మూవీ టికెట్ ధరల పెంపుపై తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. టిక్కెట్ ధలు పెంచేందుకు నిరాకరించింది.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజీ సినిమాకు తెలంగాణ హైకోర్టు మరోసారి షాకిచ్చింది. రివ్యూ తర్వాత కూడా పెంపునకు న్యాయస్థానం అంగీకరించలేదు. 'ఓజీ' బెనిఫిట్ షోలకు, ఆ సినిమా టికెట్ రేట్లను పెంచుకునేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ గతంలో హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులే కొనసాగుతాయని స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులే అక్టోబర్ 9వ తేదీ వరకు కొనసాగుతాయని హైకోర్టు స్పష్టం చేసింది. టికెట్ రేట్లు- ఎందుకు పెంచాలని అనుకున్నారో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 9వ తేదీకి వాయిదా వేసింది. ఓజీ సినిమా టికెట్ల ధరల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఇప్పటికే హైకోర్టు సింగిల్ బెంచ్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై ఇటీ-వల విచారణ జరిపిన సింగిల్ బెంచ్.. 'ఓజీ' బెనిఫిట్ షోల ద్వారా వచ్చే రాబడిని వీధి పిల్లలు, అనాథల సంక్షేమం కోసం ఖర్చు చేస్తారా? అని నిలదీసింది. 'ఓజీ' బెనిఫిట్ షోలను, ఆ సినిమా టికెట్ రేట్ల పెంపుదలను నిలిపివేస్తున్నట్టు- ప్రకటించింది. 'ఓజీ' సినిమా టికెట్లను 18 ఏండ్లలోపు వారికి విక్రయించ కుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌తోపాటు- 'ఓజీ' చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్‌కు నోటీ-సులు జారీచేస్తూ.. తదుపరి విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్ కుమార్ బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. 'ఓజీ' బెనిఫిట్ షోలకు, ఆ సినిమా టికెట్ రేట్ల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన బీ మల్లేశ్ యాదవ్ పిటిషన్ దాఖలు చేయడంతో హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. 'ఓజీ' యూనిట్ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. రివ్యూ పిటిషన్‌పై ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు.. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదని స్పష్టం చేసింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**- బిఆర్ఎస్ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి**




**హైదరాబాద్,సెప్టెంబర్26(వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని భారత రాష్ట్ర సమితి ప్రకటించింది. ఇటీవల మృతిచెందిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. దీంతో అభ్యర్థి పేరును పార్టీ వెల్లడించింది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా భారత రాష్ట్ర సమితి ప్రకటించిన అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లాడారు. తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అభ్యర్థిగా పార్టీ అవకాశం కల్పించిందన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. తనకు ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానని సునీత పేర్కొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ130వ జయంతి వేడుకలు

**- చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం పని చేయాలి**

**- కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకుడు నేనావత్ శ్రీనివాస్ నాయక్, వైయస్సార్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి**



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 26:**
మంచాల మండలం తెలంగాణbసాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ130వ జయంతి వేడుకల సందర్భంగా మంచాల మండలం కేంద్రంలో చెర్వుకట్టపైన ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాధగోని జంగయ్య గౌడ్, మంచాల మండలం వైయస్సార్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకుడు నేనవాత్ శ్రీనివాస్,నాయక్ ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణలో భూపోరాటంలో లక్షలాది ఎకరాల భూమిపంచి ఆనాటి నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా దొరలను దేశ్ ముఖ్,లను పారదోలి భూమి పంచిన గొప్పచరిత్ర, భీమిరెడ్డి నరసింహారెడ్డి దొడ్డి కొమురయ్య మల్లు స్వరాజ్యం కృష్ణమూర్తి ఎంతోమంది పోరాట ఫలితంగా పేదప్రజలకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ బిసి ప్రజలందరికీ భూమిపంచిన గొప్పచరిత్ర నాయకులది ఆనాటి ఎర్రజెండా సిపిఎం సుందరయ్య స్ఫూర్తి పోరాటాల వైపు నడిపించినటువంటి త్యాగదనుల ఫలితమే అందరికీ భూమి దక్కింది అందుకే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి అయ్యింది అన్నారు ఈకార్యక్రమంలో బిసి సాధన సమితి నాయకులు అశ్వాల బాలరాజ్ మొగిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో ఆనందంగా ఉండాలి

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**



**కూకట్ పల్లి సెప్టెంబర్ 26 వెలుతురు:**
లోక శాంతి కోసం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మవారిని పూజించి ఆరాధిస్తారని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. దేవీ శరన్నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా అల్లాపూర్ డివిజన్ లోని పర్వత్ నగర్, రామారావు నగర్, న్యూ రామారావు నగర్, గణేష్ నగర్ లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా యాదవ్, గిరిధర్, రాజశేఖర్ రెడ్డి, శ్రీ నవ దుర్గ అసోసియేషన్ కమిటీల ఆహ్వానాల మేరకు పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని ఆయన దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. కులమతాలకతీతంగా భక్తిశ్రద్దలతో జరుపుకోవడం ప్రజల ఐక్యతను చాటి చెప్తుతుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆరోగ్యంగా, ఐశ్వర్యంతో ఉండాలని అమ్మవారిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, మస్తాన్ రెడ్డి, రవి ముదిరాజ్, సతీష్ రెడ్డి, శర్మ, సత్యం, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌పై కెసిఆర్ సమాలోచనలు

**- సీనియర్ నేతలతో తాజా పరిస్థితులపై సమీక్ష**

**గజ్వెల్,సెప్టెంబర్26( వెలుతురు):**
త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు- పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు- అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిం దన్నారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు- తెలుస్తోంది.

# చాకలి ఐలమ్మకు కెసిఆర్ నివాళి



**గజ్వెల్,సెప్టెంబర్26( వెలుతురు):**
పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను అటు న్యాయస్థానాల్లో ఇటు క్షేత్ర స్థాయిలోనూ పోరాడి గెలవాలనే ప్రజాస్వామిక స్ఫూర్తిని చిట్యాల ఐలమ్మ తెలంగాణ సమాజానికి అందించింది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యా(చాకలి)ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని కేసీఆర్ స్మరించుకున్నారు. నాటి రాచరిక పాలనలో, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ మీద ఐలమ్మ చేసిన పోరాటం.. తెలంగాణ మహిళా చైతన్యానికి బహుజన వర్గాల ప్రజాస్వామిక, ఆత్మగౌరవ పోరాట పటిమకు నిదర్శనం అన్నారు. ఎక్కడా రాజీ పడకుండా, సబ్బండ వర్గాల అభ్యున్నతి సంక్షేమమే ప్రధానంగా గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన విధానాలను, పథకాలను కొనసాగించడం ద్వారా మాత్రమే చాకలి ఐలమ్మకి మనమందించే ఘన నివాళి అని కేసీఆర్ స్పష్టం చేశారు.

# మంచాల రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 26:**
మంచాల మండలంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ130వ జయంతి సందర్భంగా మంచాల మండలం రజక సంఘం అధ్యక్షుడు లొంగరి మల్లేష్, ఆధ్వర్యంలో మంచాల చెర్వుకట్టపైన ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ



చాకలి ఐలమ్మ కునివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు మంచాల మాజీ జెడ్పిటిసి ఎడ్మ నరేందర్ రెడ్డి

రాష్ట్రనాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల మాజీ ఎంపిటిసి ఎడ్మ నరేందర్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, ప్రజాసంఘాల%ఎ%నాయకుడు



చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

కంబాలపల్లి భాస్కర్,ఆరుట్ల మాజీఎంపిటిసి కావలి శ్రీనివాస్ ముదిరాజ్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఈసందర్భంగా మాట్లాడుతూ ఆనాడు చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పేదవారికి భూములు పంచిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు ఈనాడు పేదవారికి భూములు ఉన్నాయి అంటే అది సాయుధ పోరాట తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట ఫలితమే అన్నారు ప్రతి ఒక్కరూ చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆరుట్ల మాజీ సర్పంచ్ అనంగళ్ల యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమల జంగయ్య యాదవ్, గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్, మారగోని మాసయ్య గౌడ్, అంతటి రాజుగౌడ్ చెరుకు



చాకలి ఐలమ్మ కునివాళులర్పిస్తున్న ప్రజాసంఘాలనాయకుడుకంబాలపల్లి భాస్కర్

నరసింహ గౌడ్ నేనావత్ శ్రీనివాస్ నాయక్, బుట్టి కృష్ణ ముదిరాజ్ మార సురేష్ పాండాల శ్రీనివాస్ గౌడ్ రజక సంఘం రాష్ట్ర నాయకులు అవతాపురం శ్రీరాములు జిల్లా గౌరవ అధ్యక్షులు చిల్లపురం గాలయ్య మంచాల మండలం ప్రధాన కార్యదర్శి శ్రీశైలం మొగిలి మండల అధ్యక్షులు అన్నారం బుగ్గ రాములు మంచాల గ్రామశాఖ అధ్యక్షుడు వద్లకొండ యాదయ్య, బీసీ సాధన సమితి జిల్లా నాయకుడు ఓరిగంటి శ్రీనివాస్ గౌడ్ బీసీ సాధన సమితి నాయకులు అశ్వాల బాలరాజ్ మొగిలి మహేష్, ప్రజాసంఘాల నాయకులు జేఏసీ ఉపాధ్యక్షుడు పల్లాటి యాదయ్య డి బిక్షపతి ఏర్పుల శ్రీను ఆకారం క్రిష్ణ ఎన్నుదుల యాదయ్య పల్లా టి శ్రీనివాస్, ఏర్పుల నరేష్, ముత్యాలు వంశీ గడ్డం గణేష్, ఉబ్బల బాషా గడ్డం జంగయ్య రమేష్, మాచర్ల అనిల్, చత్రపతి లింగం తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ల పెంపు బీసీల పోరాట విజయం

**- బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం హర్షణీయం**

**- కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**- బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవాలని చూసేవారి భారతం పడతాం**

**- బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం ఎంతో హర్షనియమని ఇది బీసీల పోరాట విజయంగా తాము భావిస్తున్నామని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ మేరకు కులగనన చేసి అసెంబ్లీలో చట్టం చేసిన తర్వాత బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గారికి పిసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి అలాగే రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు బీసీ రిజర్వేషన్లను పెంచాలని గత 22 నెలలుగా బీసీ సమాజం పోరాడుతున్నదని, బీసీల పోరాటం మూలంగానే గత 20 నెలలకు ముందే స్థానిక సంస్థలు ఎన్నికలు జరపాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఆకాంక్షలను గౌరవించి నేటి వరకు ఎన్నికలు నిర్వహించలేదని ఇక ఇప్పుడు అనివార్య పరిస్థితుల్లో రాష్ట్ర హైకోర్టు తీర్పు దరిమిలా బీసీ రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ముందుకు వెళ్లడం స్వాగతించాల్సిన పరిణామన్నారు బీసీ రిజర్వేషన్లను కోర్టుల ద్వారా అడ్డుకోవాలని దయచేసి ఎవరు ప్రయత్నించవద్దని, బీసీ రిజర్వేషన్ల పెంపుకు అసెంబ్లీలో అన్ని పార్టీలు సహకరించిన విధంగానే ఇప్పుడు కూడా అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు బీసీలకు న్యాయబద్ధంగా జనాభా తమాషా ప్రకారం 60 శాతం రిజర్వేషన్లు తగ్గాల్సి ఉన్న 18 శాతం రిజర్వేషన్లు బీసీలు కోల్పోతూ 42 శాతానికి పరిమితమైన విషయాన్ని రిజర్వేషన్ వ్యతిరేకులు గుర్తించుకోవాలని ఆయన కోరారు బీసీల జనాభా దామాషా కంటే ఒక శాతం ఎక్కువ ఉన్నా ఎవరైనా అడ్డుకోవచ్చని బీసీ జనాభా కు తక్కువగా రిజర్వేషన్లు అమలు జరుగుతుంటే అడ్డుకోవాలని చూడడం వారి బీసీ వ్యతిరేక భావానికి నిదర్శనమన్నారు బీసీ రిజర్వేషన్లను ఎవరు అడ్డుకున్న బీసీ సమాజం ఎట్టి పరిస్థితుల్లో సహించబోదని వారిని రాజకీయంగా భూస్థాపితం చేసి వారిని భరతం పట్టి వరకు ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని విక్రమ్ గౌడ్ హెచ్చరించారు

# జల సంరక్షణతోనే జన సంరక్షణ

## - మంత్రి సీతక్క

### వర్షపు నీటి సంరక్షణలో తెలంగాణ తొలి స్థానం పొందడంలో కీలక పాత్ర పోషించిన గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బందిని అభినందించిన మంత్రి సీతక్క



చెరువుల పూడిక తీత





బోర్ వెల్ రీఛార్జి కట్టడాలు



ఇంకుడు గుంతలు



ఊట కుంటలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
వర్షపు నీటి సంరక్షణలో తెలంగాణ అగ్రస్థానంలో నిలవడం పట్ల మంత్రి సీతక్క గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సచివాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. వర్షపు నీటి సంరక్షణలో దేశంలో కెల్లా తెలంగాణ ఉత్తమ రాష్ట్రంగా ఎంపిక కావడం వెనక తెలంగాణ ప్రభుత్వ సంకల్పంతో పాటు, పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారుల సమన్వయం, క్షేత్రస్థాయి సిబ్బంది తోడ్పాటు ఎంతగానో ఉందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క పేర్కొన్నారు. జల సంరక్షణతోనే జన సంరక్షణ సాధ్యమవుతుందని..జల సంరక్షణలో భాగమైన గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బందినీ అభినందిస్తున్నట్లు చెప్పారు. గురువారం నాడు కేంద్రం ప్రకటించిన జల సంచాయ్ జన భాగీదారీ 1.0 విభాగంలో తెలంగాణకు అగ్రస్థానం దక్కింది. తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 5,20,362 వర్షపు నీటి సంరక్షణ పనులు పూర్తి అయ్యాయి. చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతలు, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ వంటి పనుల్లో తెలంగాణ దేశంలో తొలి స్థానంలో నిలిచింది. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణ విజయవంతం అయ్యింది. అయితే ఐదు లక్షల పైగా వర్షపు నీటి సంరక్షణ పనులను పూర్తి చేయడంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కీలకంగా వ్యవహరించింది. ఈ విజయానికి కారణమైన తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని సచివాలయంలో మంత్రి ప్రత్యేకంగా అభినందించడంతో ఆ శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.



ఫారం పాండ్స్



బోర్ వెల్ రీఛార్జి కట్టడాలు



చెక్ డాములు



చేపల చెరువులు

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### బ్రహ్మతో తొలిగా ఉత్సవాలు మొదలైనట్లు ఆచారం
### మాడవీధుల్లో కనువిందు చేయనున్న వాహనసేవలు
### రోజుకో సేవలో విహరించనున్న స్వామివారు
### చక్రస్నానంతో ముగియనున్న ఉత్సవాలు



**తిరుమల,సెప్టెంబర్26( వెలుతురు):**
తిరుమలేశుని ఆలయంలో నిత్యకళ్యాణం-పచ్చతోరణంగా జరిగే బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. ఈ నెల 23నుంచి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగబోతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాన్ని సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడే జరిపించినట్లు భవిష్యోత్తర పురాణం పేర్కొంటోంది. బ్రహ్మదేవుడు స్వయంగా ఆరంభించిన ఉత్సవాలు కావటంతో, ఇవి 'బ్రహ్మోత్సవాలు' అయ్యాయని అంటారు. మరో వ్యాఖ్యానం ప్రకారమైతే- నవాహ్నిక దీక్షతో, నవబ్రహ్మలు తొమ్మిది రోజులు జరిపించే ఉత్సవాలు కాబట్టి ఇవి 'బ్రహ్మోత్సవాలు' అని కూడా అంటారు. తిరుమలలో జరిగే మిగిలిన ఉత్సవాలతో పోలిస్తే, ఇవి చాలా పెద్దయెత్తున జరిగేవి కాబట్టి వీటిని 'బ్రహ్మోత్సవాలు' అంటారనీ ఇంకొందరి భావన. ఈ ఉత్సవాలన్నీ పరబ్రహ్మస్వరూపుడైన శ్రీవారికి చేసే గొప్ప ఉత్సవాలు కాబట్టి వీటిని 'బ్రహ్మోత్సవాలు' అంటున్నారని మరికొందరి భావన. బ్రహ్మోత్సవాలు తొలిరోజున జరిగే 'ధ్వజారోహణం'తో మొదలవుతాయి.ఈ క్రమంలో మంగళవారం ఉదయం స్వామివారికి సుప్రభాత, తోమాలసేవలు జరిగాక శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామికి ఏకాంతంగా తిరుమంజన పక్రియ చేసి, నైవేద్యం సమర్పిస్తారు. ఆలయసన్నిధిలోని ధ్వజస్తంభంమీద పతాకావిష్కరణ చేస్తారు. స్వామివారి వాహనం గరుడుడు కాబట్టి, ఒక కొత్త వస్త్రంమీద గరుడుడి బొమ్మ చిత్రీకరించి సిద్ధంగా ఉంచుతారు. దీన్ని 'గరుడధ్వజపటం' అంటారు. దీన్ని ధ్వజస్తంభంమీద కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధం చేస్తారు. గరుడధ్వజపటాన్ని ఊరేగించి, ధ్వజస్తంభం వద్దకు తెచ్చి, ఉత్సవ మూర్తులైన భోగ శ్రీనివాసుడు, శ్రీదేవి, భూదేవిల సమక్షంలో- గోధూళి లగ్నమైన మీనలగ్నంలో కొడితాడుకు కట్టి పైకి చేరుస్తారు. ధ్వజస్తంభం మీద ఎగిరే గరుడ పతాకమే- సకల దేవతలకు స్వామివారి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రం. అష్టదిక్పాలకులు, భూత, ప్రేత, యక్ష, రాక్షస, గంధర్వగణాలకూ ఇదే ఆహ్వానం. ఈ ఆహ్వానం అంది విచ్చేసిన దేవ, రాక్షసగణాలకు, వారివారి నిర్ణీత స్థలాలను కేటాయించి, పద్ధతి ప్రకారం, వారి నియమాల ప్రకారం నైవేద్యం రూపంలో బలిని సమర్పిస్తారు. దీంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆరంభమవుతాయి. ధ్వజారోహణం తర్వాత, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామిని పుష్పమాలాలంకృతుల్ని చేసి, వాహన మంటపంలో ఉన్న పెద్ద శేష వాహనంపై ఊరేగిస్తారు. అనంతరం ఉత్సవమూర్తులను రంగనాయక



మంటపంలో విశ్రమింపజేస్తారు. స్వామి శేషతల్పశాయి. ఆయన కొలువున్న కొండ- శేషాద్రి. అందుకే ఏడు తలలున్న పెద్ద శేషవాహనంపై స్వామివారి ఊరేగింపు బ్రహ్మోత్సవాలలో అతి ప్రధానమైనదిగా పరిగణిస్తారు. మొదట్లో ఈ పెద్ద శేషవాహనాన్ని తొమ్మిదోరోజు ఉదయంపూటనే ఊరేగింపునకు వినియోగించేవారు. పెద్ద శేషవాహనాన్ని ఆదిశేషుడికి ప్రతీకగా భావిస్తే, చిన్న శేషవాహనాన్ని 'వాసుకి'కి ప్రతీకగా పరిగణించటం కద్దు. రోజూ సాయంత్రం వేళలో స్వామివారిని హంస వాహనంమీద వూరేగిస్తారు. ఈ హంసవాహనం మీద స్వామి, విద్యాలక్ష్మిగా వూరేగటం విశేషం. మూడోరోజు ఉదయం శ్రీవారికి సింహ వాహనసేవ జరుగుతుంది. ఆ సమయంలో స్వామివారు వజ్రఖచిత కిరీటంతో, సకల ఆభరణాలతో అలంకృతమయి ఉంటారు. జంతుజాలానికి రాజైన సింహాన్ని మృగత్వానికి ప్రతీకగా భావిస్తారు. ప్రతిమనిషి తనలోని మృగత్వాన్ని సంపూర్ణంగా అణచి ఉంచాలనీ తలపైన ఆదిదేవుడిని ధరించాలనీ చెప్పే ప్రతీకగా ఈ సింహవాహనంపై స్వామివారు ఊరేగుతారని భక్తులు భావిస్తారు. ఆరోజు రాత్రి స్వామివారు తన ఉభయ దేవేరులతో కలిసి, అచ్చమైన భోగశ్రీనివాసునిగా ముత్యాలపందిరి వాహనంపై తిరువీధులలో ఊరేగుతారు. నాలుగోరోజు ఉదయం, స్వామివారు తన కల్పవృక్ష వాహనంలో భక్తులకు దర్శనం ఇస్తారు. కామితార్థ ప్రదాయినిగా కల్పవృక్షానికి మన పురాణ, ఇతిహాసాలలో ఓ విశిష్ట స్థానం ఉంది. ఆ కల్పవృక్షాన్ని సైతం తన వాహనం చేసుకోగలిగిన శ్రీవారు భక్తుల కొంగు బంగారమన్నది వేరుగా చెప్పేదేముంది! ఆరోజు సాయంత్రం, సర్వభూపాల వాహనంమీద స్వామివారి వూరేగింపు, భక్తులకు కనులవిందుగా సాగుతుంది. బ్రహ్మోత్సవాలలో అయిదోరోజున, స్వామివారు మోహినీ అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ అవతార వూరేగింపు విధానానికి ఓ ప్రత్యేకత ఉంది. మిగిలిన అన్ని వాహనసేవలూ స్వామివారి ఆలయంలోని వాహన మండపంలో ఆరంభమైతే, మోహినీ అవతార వూరేగింపు శ్రీవారి ఆలయంనుంచే పల్లకీపై ఆరంభమవుతుంది. మోహినీ అవతారంలో ఉన్న స్వామి వజ్రాలు, రత్నాలు పొదిగిన హారాన్ని ధరించి, తన కుడిచేతితో చిలుకను పట్టుకొని ఉంటారు. ఈ హారాన్నీ, చిలుకనూ స్వామివారి భక్తురాలైన శ్రీవిల్లి పుత్తూరు ఆండాళ్ (గోదాదేవి) నుంచి తెచ్చినట్లుగా చెప్తారు.స్వామివారి ప్రధాన వాహనం గరుడుడు. అయిదోరోజు రాత్రి జరిగే ఈ సేవకు ఒక ప్రత్యేకత ఉంది. ఏడాదిలో అన్నిరోజులూ ధ్రువబేరానికి అలంకరించే మకరకంఠి, లక్ష్మీహారం, సహస్రనామ మాలలను గరుడవాహన సేవ రోజున మాత్రం ఉత్సవమూర్తి మలయప్పస్వామికి అలంకరింపజేస్తారు. అలాగే ఈరోజునే, శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న బేడీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి సమర్పించే నూతన వస్త్రాలను స్వామివారు స్వీకరిస్తారు. గరుడ వాహనసేవలో స్వామి సరసన దేవేరులు ఉండరు. ఆరోజు ఉదయం, హనుమద్వాహనసేవ జరుగుతుంది. హనుమంతుడు, శ్రీరాముని నమ్మినబంటు. త్రేతాయుగంలో తనకు అపార సేవలందించిన ఆ భక్తుడిని తాను మర్చిపోలే దంటూ, ఆ బంటుకు మళ్ళీ తన సేవాభాగ్యం కలిగించే దివ్య దృశ్యం ఇది. తాను సైతం ఆ మహావిష్ణువు స్వరూపమేనని భక్తులకు స్వామి తెలియజేసే మధుర సన్నివేశమది. ఆరో రోజు రాత్రివేళలో- స్వామివారు గజ వాహనం మీద తిరువీధులలో మెరిసి భక్తులను మురిపిస్తారు. శ్రీమద్భాగవతంలోని గజేంద్రమోక్ష ఘట్టాన్ని తలపింపజేస్తూ సాగే వూరేగింపు ఇది. ఆపదలో ఉన్న భక్తులను ఆదుకోవటానికి తానెప్పుడూ సిద్ధమేననీ అలనాడు 'సిరికింజెప్పక, శంఖుచక్ర యుగమున్ చేదోయి సంధింపక' వచ్చినా, నేడు భక్తజనుల మొరల్ని వినేందుకు సర్వాలంకారభూషితుడనై వస్తున్నాననీ విశదపరిచే ఘట్టం- ఏడోరోజు ఉదయం- మలయప్పస్వామి సూర్యప్రభ వాహనంలో ఊరేగుతారు.అదేరోజు సాయంత్రం చంద్రప్రభ వాహనంమీద స్వామి రావటంతో, దివారాత్రాలకు తానే అధినేతనని ప్రకటించినట్లు భక్తులు భావిస్తారు. చంద్రప్రభ వాహనంమీద వచ్చే స్వామి, చంద్రప్రభలకు ప్రతీకలైన తెలుపు వస్త్రాలు, తెల్లని పుష్పాలు, మాలలు ధరించటం విశేషం.ఎనిమిదోరోజు జరిగే రథోత్సవానికి హాజరయ్యేంత భక్తజనం మరేరోజునా కానరారు. భక్తులు ప్రత్యక్షంగా పాలుపంచుకోగలిగే స్వామివారి వాహన సేవ అదే మరి. ఇక రథం విషయానికొస్తే... దానికి సారథి దారుకుడు. సైబ్యం, సుగ్రీవం, మేఘపుష్పం, వాలహాకం రథానికి పూన్చిన గుర్రాలు. సకల దేవతా మూర్తులతో సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆ రథాన్ని అధిరోహించిన మలయప్పస్వామి తిరు వీధుల్లో ఊరేగి భక్తులను పరవశింపజేస్తారు.బ్రహ్మోత్సవాలలో చివరిరోజైన తొమ్మిదోనాడు, స్వామివారికి చక్రత్తాళ్వార్ రూపంలో చక్రస్నానం చేయిస్తారు. ముందుగా వరాహస్వామి ఆలయ ఆవరణలో శ్రీదేవి, భూదేవితో సహా అభిషేకసేవలు జరిపిస్తారు. ఆ తర్వాత సుదర్శన చక్రానికి స్వామి పుష్కరిణిలో పుణ్యస్నానం చేయిస్తారు. ఇదే 'చక్రస్నాన ఉత్సవం'. చక్రస్నానం జరిగే సమయంలో స్వామి పుష్కరిణిలో స్నానాలు చేస్తే పాపాలు నశిస్తాయని భక్తుల విశ్వాసం. చక్రస్నానాలు అయిన తర్వాత ఆరోజు సాయంత్రం శ్రీవారి ఆలయ ధ్వజ స్తంభం మీద ఆరోహణ చేసిన గరుడ పతాకాన్ని అవరోహణం చేస్తారు. ఈ అవరోహణంతో బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన సకల దేవతలకూ వీడ్కోలు పలికినట్లే. బ్రహ్మోత్సవాలు సైతం మంగళపూర్వకంగా పరిసమాప్తి చెందినట్లు లెక్క. మళ్ళీ బ్రహ్మోత్సవాలు సరిగ్గా సంవత్సరం తర్వాతే జరుగుతాయి.

## గాంధీ భవన్లో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి

- ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి వాటి శ్రీహరి
- చాకలి ఐలమ్మ వారసులతో కలిసి కేక్ కట్ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
గాంధీ భవన్లో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి వాటి శ్రీహరి, చాకలి ఐలమ్మ వారసులతో కలిసి కేక్ కట్ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మినరల్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్, మెట్టు సాయి కుమార్, ఐలమ్మ వారసురాలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ వారసులం మేము అని గర్వంగా చెప్తాను బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఇంత టెక్నాలజీ ఉన్న ధైర్యం చేయలేని పరిస్థితులు మనవి....అప్పట్లో ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అన్ని వర్గాల ప్రజలు ఆమె బాటలో నడవాలి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడింది రాష్ట్రం ఈరోజు ఇలా ఉందంటే అది ఐలమ్మ స్ఫూర్తి ఐలమ్మ కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వారు కాదు అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు... ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో మంత్రిగా పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను ఆమె పోరాట స్ఫూర్తిని తీసుకొని ముందుకు వెళ్తాం.

## సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన గ్రూప్ 1 లో ఆర్టీవో పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
గ్రూప్ 1 ఫలితాల్లో ఆర్టీవో ఉద్యోగాలకు ఎంపికైన గోపి కృష్ణ , బుషీత్ రెడ్డి , జగదీష్ ,సాయి చరణ్ లు సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రూప్ 1 ఫలితాల్లో ఆర్టీవో పోస్టులకు ఎంపికైన వారికి అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ , జేటీసీ శివ లింగయ్య.. రవాణా శాఖ మంత్రి లో ఆర్టీవో గా ఉద్యోగాలు సాధించిన వారు మరింత ఉన్నత శిఖరాలకు ఎదిగి ప్రజలకు సేవ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

## అక్టోబర్ నెలాఖరు వరకు పూర్తి కానున్న డిసిసి అధ్యక్షుల నియామకాలు

### *ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ను కలిసిన మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి అధ్యక్షుడు*



**న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 26:**
తెలంగాణ లో అమలౌతున్న సంక్షేమ కార్యక్రమాలు, తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలను ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే కు వివరించాను. అక్టోబర్ నెలాఖరు వరకు తెలంగాణ లో డిసిసి అధ్యక్షుల నియామకం పూర్తవుతుంది. జిల్లాల్లో సమర్ధవంతమైన నాయకత్వాన్ని రూపొందించాలని ఖర్గే ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ప్రతిపక్షాలను దీటుగా ఎదుర్కొనే నాయకులకే బాధ్యతలు అప్పగించాలని ఖర్గే నిర్దేశించారు. సంస్థాగత పునర్నిర్మాణం పగడ్బందీగా, ఏ గ్రూపు వత్తిడి కి లొంగకుండా పనిచేయాలన్నారు. అక్టోబర్ 4 వ తేదీ నుంచి ఏఐసిసి పరిశీలకులు అన్ని జిల్లాల్లో పర్యటిస్తారు. అక్టోబర్ 15 వ తేదీ కల్లా ప్రతి జిల్లాకు, డిసిసి అధ్యక్ష పదవికి ఎంపిక చేసిన ఆరుగురు పేర్లను ఏఐసిసి పరిశీలకులు సమర్పిస్తారు. అక్టోబర్ నెలాఖరు కల్లా డిసిసి అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తవుతుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పై హర్షం వ్యక్తం చేసిన మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో వెనుకబడిన వర్గాలకు వారి జనాభా తమాషా ప్రకారం అవకాశం ఇవ్వాలన్న రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీబిడ్డ అని మరోసారి ఈ జీవో ద్వారా నిరూపించుకున్నారు బీసీల రాజ్యాధికారానికి ఈ జీవో తొలి అడుగు బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం దేశంలో ఎక్కడ చేయని విధంగా రాష్ట్రంలో డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి,ప్లానింగ్ శాఖ ద్వారా శాస్త్రీయంగా కులగణన చేపట్టడం జరిగింది ఈ జీవో బీసీల పట్ల మా సర్కారుకు,రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం

# 2036 ఒలంపిక్లో దేశం తరపున తెలంగాణ క్రీడాకారులు గోల్డ్ మెడల్స్ సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

## క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
నిజాం కళాశాల గ్రౌండ్లో 17వ హ్యాండ్‌బాల్ అండర్ 12 గర్ల్స్ & బాయ్స్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం





ప్రభాకర్ హాజరై ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు ఈ పోటీలు జరుగనున్నాయి.ఈ పోటీలో 22 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రీడాకారుల గౌరవ క్రీడా వందనం అందుకున్న మంత్రులు అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా క్రీడాశాఖ మంత్రి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన వారు మాత్రమే క్రీడాకారుడు అవుతాడు.క్రమ శిక్షణ లేని ఎన్నడూ క్రీడాకారుడు కాలేడు.మైదానంలోకి దిగినప్పుడు తల్లితండ్రులను, ఊరును, దేశం కోసం ఆడుతున్నాని మైదానంలో అందరికీ కన్నా బెస్ట్ పర్ఫామెన్స్ ఇస్తాను అని రంగంలోకి దిగాలి.అప్పుడే విజేతలు అవుతారు. ప్రపంచాన్ని పక్కకి పెట్టి మైదానంలోకి దిగండి. పోటీలో విజేత ఐతే ప్రపంచమే మీ వెనుక వస్తుంది.ఈ పోటీల్లో పాల్గొనే వాళ్ళలో చాలా మంది గొప్ప క్రీడాకారులు అవుతారు అని నమ్ముతున్నాను.మినిస్టర్ కొడుకులు మినిస్టర్ కావొచ్చేమో కానీ క్రీడాకారుల కొడుకు క్రీడాకారుడు కాలేడు. అందుకు పట్టుదల, శ్రమ ఉండాలి. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు భరోసా ఇవ్వాలి అన్న ఉద్దేశంతో స్పోర్ట్స్ పాలసీ తీసుకొని వచ్చింది.నికితా జరీన్,సిరాజ్ లాంటి క్రీడాకారులకు ప్రభుత్వం పారితోషికం,ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చింది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో ఎంత జనాభా ఉందో అంతే జనాభా సౌత్ కొరియా ఉంది.కానీ వాళ్ళు ఒలంపిక్లో 36 గోల్డ్ మెడల్స్ సాధించింది. మరి 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం ఎన్ని మెడల్స్ సాధించాలి. 2036 ఒలంపిక్లో దేశం తరపున తెలంగాణ




క్రీడాకారులు మెడల్స్ సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సాట్స్ కార్పొరేషన్ చైర్మన్ శివసేనా రెడ్డి,రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, కోచ్లు తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఫలితమే తెలంగాణ రాష్ట్రం

## మత్స్యశాఖ, పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు మరియు యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గార్లతో కలిసి పశుసంవర్ధక, మత్స్య, డైరీ డెవలప్మెంట్, యూత్ అండ్ క్రీడా శాఖ మంత్రి వాటి శ్రీహరి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి





మాట్లాడుతూ ఐలమ్మ వారసులం అని చెప్పడానికి గర్వంగా ఉంది.బడుగు బలహీనర్గాల ప్రజలు అంతా ఐలమ్మ వారసులన్నారు.మంత్రి హోదాలో ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టం.పోరాటానికి ప్రతిరూపం అయిన ఐలమ్మకు నా నివాళులు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం భూ స్వామ్య పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు.దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలై ఆమె నిలిచింది.

చాకలి ఐలమ్మ పోరాటం నాటి సాయుధ పోరాటానికి నాంది పలికిందన్నారు.నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి మనందరికీ ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచింది.బాంచన్ నీ కాల్ మొక్కుతా అనే పరిస్థితులు ఉన్న సమయంలో ప్రజల చేత బందూకు పట్టించి ఉద్యమ స్ఫూర్తిని నింపి దొర గడీలు బద్దలు కొట్టి గడీలో వెట్టి చాకిరి చేయను వ్యవసాయం చేస్తానని వెట్టి చాకిరీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టింది.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పల్లెల్లో దొరపెత్తనానికి వ్యతిరేకంగా ప్రజలు అనేక పోరాటాలు చేశారు.దొరలు గడీలు వదిలి పట్నం పారిపోయే పరిస్థితి తీసుకొచ్చింది. ఐలమ్మ పోరాటమే ఫలితంగా నాడు అనేక మంది రైతులకు సొంత భూమి దక్కిందన్నారు.ఆమె పోరాట పటిమే మలి దశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యి మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసే పడేలా చేసింది అన్నారు.ఆమె పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం.ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా ప్రభుత్వం పాలన చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్,కడియం శ్రీహరి, కవంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య,అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా వీరనారి చిత్రపటానికి నివాళులు అర్పించిన టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 26:**
తెలంగాణ భవన్ లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా ఆ వీరనారి చిత్రపటానికి నివాళులు అర్పించిన టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పిసిసి చీఫ్ మాట్లాడుతూ ఫార్ములా ఈ కారు రేసులో కేటీఆర్ తప్పు చేశారు. కేటీఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారు శిక్ష తప్పదు మూసి సుందరీకరణ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు గుజరాత్లో సబర్మతి నది డెవలప్ చేసుకున్నట్టు తెలంగాణలో మూసిని సుందరి కరించాల్సిన అవసరం ఉంది అభివృధి విషయంలో రాజకీయాలు ఉండొద్దు... కిషన్ రెడ్డి



నాకు మంచి మిత్రుడు. ఆయన రాష్టానికి తీసుకొచ్చిన ప్రాజెక్టులు ఏంటో చర్చకు సిద్ధం ? సీఎం రేవంత్ రెడ్డి కూడా చెప్పారు కలిసి పని చేస్తాం మీరు పిలవండి అని చెప్పారు. ముఖ్యమంత్రి మంత్రి,వారి మంత్రి మండలి రాష్ట్ర ప్రయోజనాల కొరకు కలిసి వచ్చేందుకు సిద్ధంగా ఉంది రేవంత్



రెడ్డి అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తి ఆయనపట్టికి బీసీ రిజర్వేషన్ చేశారు కేంద్రం దగ్గర పెండింగ్ ఎందుకు ఉందో చెప్పాలి. కిషన్ రెడ్డి బండి సంజయ్ ఒక మెట్టుదిగి వస్తే బీసీ బిల్లు ఆమోదం పొందుతుంది

# ఓజి తొలిరోజు 154 కోట్ల కలెక్షన్

సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' విడుదలైంది. ఫ్యాన్స్ ఆశించినట్టే హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంత వసూలు చేసిందన్న ప్రశ్నకు చిత్ర బృందం తాజాగా సమాధానమిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా తొలి రోజు రూ.154కోట్లకుపైగా వసూలు చేసిందని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ మేరకు పవర్‌ఫుల్ పోస్టర్ పంచుకుంటూ 'ఇది పవన్ కల్యాణ్ సినిమా. చరిత్రను ఓజీ చెరిపేసింది' అని క్యాప్షన్ పెట్టింది.






# ఓజి విజయం.. సుజిత్ త్యాగాలకు నిదర్శనం



'ఓజీ' సినిమా విజయం ఆ దర్శకుడు చేసిన త్యాగాలకు నిదర్శనమని నటి శ్రియా రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ మూవీలో గీతగా శ్రియారెడ్డి పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. తాజాగా ఆమె సుజీత్‌పై ప్రశంసలు కురిపిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. సుజీత్ రాసిన పాత్ర తెరపై మరోసారి అద్భుతం సృష్టించింది. 'ఓజీ'లాంటి సినిమాను అంగీకరించడానికి అంత పెద్ద ప్రాజెక్ట్‌లో గుర్తింపు తెచ్చుకోవడానికి ఆత్మవిశ్వాసం ఉన్న దర్శకుడు అవసరం. సుజీత్ అలాంటి దర్శకుడే. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు. ఉన్నతంగా ఆలోచించినప్పుడు ఇలాంటి అద్భుతాలు జరుగుతాయి. నేను చూసిన గొప్ప వ్యక్తుల్లో మీరూ ఒకరు. ఈ విజయానికి పూర్తి అర్హులు. మీ కృషి, విశ్వాసం, మీరు చేసిన త్యాగాలు అన్నీ ఈ విజయానికి నిదర్శనం అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన 'ఓజీ'ని ఇప్పటికే సినీ ప్రముఖులు వీక్షించి రివ్యూలు ఇచ్చారు. తాజాగా ఈ చిత్రాన్ని చూడడం కోసమే హైదరాబాద్ వచ్చినట్లు- కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ తెలిపారు. 'ఈ మాస్ చిత్రాన్ని తెలుగు ఆడియన్స్‌తో కలిసి చూస్తేనే కదా అసలైన ఆనందం' అని తాను సినిమా చూస్తోన్న వీడియోను పంచుకున్నారు.

# వెంకీ సినిమా కోసం త్రివిక్రమ్ కొత్త టీమ్

'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న చిత్రయూనిట్ అక్టోబర్‌లో రెగ్యూలర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఒక విషయం వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం త్రివిక్రమ్ తన టీమ్ మొత్తాన్ని మార్చినట్లు- తెలుస్తుంది. కొత్తవారిని ఈ సినిమా కోసం తీసుకున్నట్లు- ఫిల్మ్ నగర్‌లో టాక్ నడుస్తుంది. అయితే ఇది ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.



# నవీన్ పోలిశెట్టి..అనగనగా ఒకరాజు

నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు మారి తెరకెక్కిస్తున్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానుంది. తాజాగా ఓ స్పెషల్ ప్రోమోను టీ-మ్ షేర్ చేసింది. నటీ-నటు-లిద్దరూ జ్యువెలరీ యాడ్‌లో నటిస్తున్నట్లు-గా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దీన్ని 'సంక్రాంతి ప్రోమో' పేరుతో టీ-మ్ షేర్ చేసింది. తనదైన కామెడీ -టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, ఈ సంక్రాంతికి ప్రేక్షకులను నవ్వుల కనుక అందివ్వబోతున్నట్టు అర్థం అవుతోంది. బంగారు ఆభరణాల ప్రకటనపై స్పూఫ్ తో ప్రారంభమైన ఈ టీ-జర్, ఎంతో వైవిధ్యంగా ఉంది. ఒంటి నిండా ఆభరణాలు ధరించిన మీనాక్షి చౌదరి, తమ సినిమా గురించి కాకుండా ఆభరణాల గురించి మాట్లాడుతుండటంతో ఆమె ఆభరణాలను నవీన్ పొలిశెట్టి ధరించి కనిపించడం భలే సరదాగా ఉంది. టీజర్ లో నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి పోటాపోటీగా నవ్వులు పంచారు. వినోదాల వేడుకకు వేదికగా ఈ టీజర్ నిలిచింది. ఇప్పటికే విడుదైన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. తాజా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నవీన్ యొక్క అద్భుతమైన కామెడీ -టైమింగ్ ప్రతి ఫ్రేమ్ లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు సంక్రాంతి పండుగకు ప్రేక్షకులు కోరుకునే అసలైన వినోదాల విందుకి వాగ్దానంలా ఈ టీ-జర్ నిలిచింది. కేవలం ఒక నిమిషం కంటే ఎక్కువ నిడివితో రూపొందిన ఈ టీజర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అంతేకాకుండా హాస్యం, తాజాదనం మరియు కమర్షియల్ పంచ్‌లను మిళితం చేసే చిత్రాలను ఎంచుకోవడంలో నవీన్ పొలిశెట్టి నైపుణ్యాన్ని పునరుద్ఘాటించింది. టీ-జర్ చూసిన ప్రతి ఒక్కరూ నవీన్ ఖాతాలో మరో ఘన విజయం ఖాయమని ప్రశంసలు కురిపిస్తున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న 'అనగనగ ఒక రాజు'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.





# ఓటిటిలోకి మళయాళ హిట్ మూవీ హృదయపూర్వం

విలక్షణ పాత్రలతో మెప్పించే మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'హృదయపూర్వం'. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లు- వసూలుచేసిన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమ్రింగ్ అవుతోంది. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న సందీప్ బాలకృష్ణన్ (మోహన్‌లాల్)కు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఆర్మీ కర్నల్ రవిచంద్రన్ గుండెను వైద్యులు అమరుస్తారు. అతడి ఆరోగ్యం కుదుటపడేవరకూ సహాయం చేయడానికి తోడుగా జెర్రీ (సంగీత్ ప్రతాప్)ను ఆస్పత్రి నియమిస్తుంది. సందీప్ తాను నడుపుతున్న క్లౌడ్ కిచెన్ వ్యవహారాలు చూసుకుంటూ ఉండగా, కర్నల్ రవిచంద్రన్ కుమార్తె హరిత (మాళవిక మోహనన్) అతడి దగ్గరకు వస్తుంది. తనకు నిశ్చితార్థం కుదిరిందని, ఆ వేడుకకు రావాలని కోరుతుంది. తొలుత రానని చెప్పినా, ఆ తర్వాత జెర్రీతో కలిసి సందీప్ పుణె వెళ్తాడు. మరి అక్కడికి వెళ్లాక అతడికి ఎదురైన పరిస్థితులు ఏంటి? హరిత నిశ్చితార్థం ఆగిపోవడానికి కారణం ఎవరు? కర్నల్ రవి భార్య, కుమార్తె హరిత.. సందీప్‌పై చూపిన ప్రేమ, ఆప్యాయత ఎలాంటి పరిస్థితులకు దారితీసింది? తెలియాలంటే సినిమా చూడాల్సిందే. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి మరణించిన వేరొకరి అవయవాలను అమర్చడం ఒకరకంగా ఇద్దరికీ పునర్జన్మ ఇచ్చినట్లే. ఈ నేపథ్యంతో ఇప్పటికే ఎన్నో కథలు వచ్చాయి. 'హృదయపూర్వం' కూడా ఈతరహా నేపథ్యమే అయినా, దర్శకుడు సత్యన్ అంతికాడ్ దీనిని ఒక అందమైన ప్రయాణంలా తీర్చిదిద్ది ప్రేక్షకులను మెప్పించారు. అందుకే మలయాళంలో బాక్సాఫీస్ వద్ద డీసెంట్ హిట్ అందుకుంది. కర్నల్ రవిచంద్రన్ గుండెను సందీప్‌కు అమర్చడంతోనే నేరుగా కథను ప్రారంభించాడు దర్శకుడు. ఆ తర్వాత నెమ్మదిగా సందీప్ నేపథ్యం, అతడి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఆవిష్కరించాడు. సందీప్, జెర్రీలు పుణె వెళ్లిన తర్వాత కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. అనుకోకుండా హరిత నిశ్చితార్థం ఆగిపోవడం, సందీప్ రెండు వారాల పాటు- పుణెలో ఉండాల్సిన పరిస్థితి తలెత్తుంది. ఇక్కడినుంచి కథ రొమాంటిక్ టర్న్ తీసుకుంటుంది. హరిత ఇంటికి సందీప్ వెళ్లిన దగ్గరి నుంచి వారి మధ్య వచ్చే సన్నివేశాలు సరదాగా సాగిపోతూ చక్కటి వినోదాన్ని పంచుతాయి. అటు తల్లి, ఇటు- కుమార్తె సందీప్‌పై చూపే చొరవ, దానిని అతడు అర్థం చేసుకొనే తీరు, మధ్యలో జెర్రీ చేసే హంగామా అలరిస్తుంది. సందీప్‌ను వెతక్కుంటూ అతడి బావ పణికర్ పుణెకు వచ్చిన తర్వాత వినోదం పాళ్లు మరింత పెరుగుతాయి. ఒక బలమైన ఎమోషనల్ నోట్‌తో సినిమాను ముగించిన తీరు బాగుంది. సందీప్ బాలకృష్ణన్ వంటి పాత్రలు చేయడం మోహన్‌లాల్‌కు వెన్నతో పెట్టిన విద్య. అయితే, ఆ పాత్రకు ఎంత చేయాలో అంతే చేశారు. ఆయన చేసే ఒక్క ఫైట్ కూడా చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. ఇక చెర్రీగా సంగీత్ నవ్వులు పంచాడు. హరితగా మాళవిక మోహనన్, ఆమె తల్లి పాత్రలో సంగీత మాధవన్ నాయర్ ఒదిగిపోయారు. సందీప్ బావ పాత్రలో సిద్ధిఖీ నటన మరో హైలైట్. ఆయన ఉన్నంతసేపు స్క్రీన్‌పై నవ్వుల టపాసులు పేలుతూనే ఉంటాయి. సాంకేతికంగా సినిమా బాగానే ఉంది. జియో హాట్‌స్టార్ వేదికగా తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతోంది.




# ఓటిటిలోకి వస్తున్న మదరాసి

అమరన్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత 'మదరాసి' అంటూ వచ్చి సూపర్ హిట్‌ను అందుకున్నాడు తమిళ నటుడు శివ కార్తికేయన్. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా రూ.80 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ- అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం అక్టోబర్ 1నుంచి స్ట్రీమ్రింగ్ కాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.



## రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క






**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క రవీంద్రభారతిలో పువ్వుల బతుకమ్మ పాటను ఆవిష్కరించిన మంత్రి సీతక్క తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పువ్వుల బతుకమ్మ పాటను రూపొందించిన సో స్టార్ సంస్థ సింగర్స్ గడ్డం సంతోష్, శ్రీనిధి పువ్వుల బతుకమ్మ పాట ను ఆలపించక నయని పావని నటించింది. సింగర్స్, నాయని పావని నీ సన్మానించిన మంత్రి సీతక్క, కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్

## మంత్రి సీతక్కతో ఉపాధిహామీ ఉద్యోగులు భేటీ

- తమకు పే స్కేల్ వర్తింప చేయాలని వినతి
- సానుకూలంగా స్పందించి ఫైల్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
తెలంగాణ గ్రామీణ అభివృద్ధి శాఖలో పనిచేస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులు (MGN-REGA-FTES) సచివాలయంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా దినోత్సవ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తో శుక్రవారం బేటి అయ్యారు. గత 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో FTE లుగా పనిచేస్తున్న తమకు పే స్కేల్ వర్తింపచేయాలని మంత్రికి వినతి పత్రం సమర్పించారు. కేవలం రూ. 30 కోట్లు ప్రతి సంవత్సరం అదనంగా వెచ్చిస్తే తమకు పే స్కేల్ అమలు చేయవచ్చని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి సీతక్క పే స్కేల్ కు సంబంధించిన ఫైల్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పే స్కేల్ పై క్యాబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న చిరు ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని స్పష్టం చేశారు. అయితే పలు సాంకేతిక సమస్యలను కారణంగా చూపుతూ పే అండ్ అకౌంట్స్ సెక్షన్ తమ జీతాల చెల్లింపుల్లో జాప్యం చేస్తుందని FTES లు మంత్రికి మోర పెట్టుకున్నారు. వెంటనే స్పందించిన మంత్రి సీతక్క పే అండ్ అకౌంట్స్ సెక్షన్ అధికారులతో మాట్లాడారు. చిన్న చిన్న సమస్యలతో చిరు ఉద్యోగుల జీతాలు ఆపొద్దని, మానవత దృక్పథంతో వ్యవహరించి జీతాలు చెల్లించాలని ఆదేశించారు.

## బీహార్‌లో ఎన్నికల తాయిలం

- ఒక్కో మహిళ ఖాతాలో పదివేలు
- మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం

**న్యూఢిల్లీ/పాట్నా, సెప్టెంబర్26( వెలుతురు):**
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ



'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.

# గిన్నీస్ రికార్డ్ బతుకమ్మను విజయవంతం చేయాలి

### ప్రతి ఆడబిడ్డ పాల్గొని బతుకమ్మ కీర్తిని ప్రపంచానికి చాటాలి

### గాంధీభవన్ లో మహిళా సమావేశంలో మంత్రి సీతక్క

సరూర్నగర్ స్టేడియంలో ప్రభుత్వం తలపెట్టిన గిన్నిస్ వరల్డ్ రికార్డు బతుకమ్మ కార్యక్రమంలో మహిళలు అంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు మంత్రి సీతక్క. పదివేల మంది మహిళలతో బతుకమ్మను గిన్నిస్ రికార్డులుకు ఎక్కించే లక్ష్యంతో ప్రభుత్వ తరఫున వేడుక నిర్వహిస్తున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. అనంతరం గాంధీభవన్‌లో మీడియాతో

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
గాంధీభవన్లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మహిళా కాంగ్రెస్ కార్యవర్గ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమగ్రంగా వివరించారు. మంత్రి సీతక్క బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా సోదరిమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మను పూలతో చెరువులను, ప్రకృతిని ఆరాధించే పండుగగా వర్ణిస్తూ, "దేవుడికి పువ్వులు ఇష్టము, అదే విధంగా మహిళలకి కూడా పూలు ఇష్టమే" అని అన్నారు. బతుకమ్మ పండగ తెలంగాణకు ప్రత్యేకమైన ఆస్తిత్వం అని పేర్కొంటూ, ఈ పండుగకు సంబంధించిన సాంప్రదాయాలను, ఆరోగ్య ప్రయోజనాలను, చెరువుల పరిరక్షణలో బతుకమ్మ పాత్రను వివరించారు. బతుకమ్మ పూలైన తంగేడు, గునుగు, కట్ల వంటి పూలలో ఔషధ గుణాలు ఉండి చెరువుల నీటిని శుద్ధి చేయడంలో సహాయపడతాయని, బతుకమ్మ ఆచారంలో చెరువులకు కృతజ్ఞతా భావం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. పల్లె జీవితానికి, మహిళల సంఘసంబంధానికి బతుకమ్మ ఎంతో కీలకం అని, బతుకమ్మ వేడుకలను సాంప్రదాయ పద్ధతిలోనే జరుపుకోవాలని సూచించారు. ఈ నెల 29 తేదీన





మాట్లాడిన సందర్భంగా మంత్రి సీతక్క ప్రభుత్వంపై, ప్రత్యేకంగా మహిళా సంక్షేమ కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయనున్నట్టు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే కాకుండా మహిళలను బస్సు ఓనర్లుగా చేస్తున్నామని గుర్తుచేశారు. గత ప్రభుత్వం మహిళల అభయ హస్తం పొదుపు సొమ్మును, రూ.3500 కోట్ల రూపాయల వడ్డీనీ ఎగ్గొటిందని గుర్తు చేశారు. అంతకు ముందు పూర్వ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అదే సందర్భంగా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటం వద్ద మంత్రి సీతక్క నివాళి అర్పించారు. "జోహార్ చాకలి ఐలమ్మ" అని నినాదాలు చేస్తూ ఆమె త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్, జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర నేతలు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీక

### - మంత్రి సీతక్క



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 26:**
బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీక అని, బతుకమ్మ పండుగ వందల ఏళ్ల నాటి సంప్రదాయమని, ఈ పండగ మరో వెయ్యేండ్లు వర్ధిల్లాలని రాష్ట్ర మహిళాభివృద్ధి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆకాంక్షించారు. రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖ సౌజన్యంతో "సో స్టార్" సంస్థ నిర్వాహకులు రూపొందించిన పువ్వుల బతుకమ్మ పాటను మంత్రి ఆవిష్కరించింది. గడ్డం సంతోష్, శ్రీనిధి పువ్వుల బతుకమ్మ పాటను ఆలపించగా, నయని పావని నటించింది. ఈ సందర్భంగా సింగర్స్, నాయని పావనీని మంత్రి సీతక్క, కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్ సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి కళాకారులను అభినందిస్తూ తెలంగాణ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో బతుకమ్మ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, కళాకారులు పాల్గొని వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కార్యదర్శి విజయ్ కుమార్ తో పాటు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## హైదరాబాద్ వర్షానికి మూసీకి వరద

**మూసారాంబాగ్ వద్ద రాకపోకలు నిషేధం**

**మంచిరేవుల వద్ద నిలిచిపోయిన రాకపోకలు**

**హైదరాబాద్,సెప్టెంబర్26( వెలుతురు):**
నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం మరోసారి భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. జంటజలాశయాలు, హుస్సేన్ సాగర్ పూర్తిగా నిండిపోయాయి. దీంతో గేట్లు ఎత్తి నీటిని వదిలారు. ఈ క్రమంలో మరోమారు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రోడ్లపై భారీ వర్షం వల్ల మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలను.. పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు వదలడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లు ఏర్పాటు- చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి వైపు దారి మళ్లించారు. ఎగువన కురుస్తున్న కుండపోత వర్షాలతో జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లోకి భారీగా వరద నీరు చేరుతోంది. ఈసా, మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి. గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీలోకి వదులుతున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు- 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మంచిరేవుల గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాకాలం వచ్చిందంటే గండిపేట జలాశయం గేట్లు- ఎత్తడం, తద్వారా మూసీలోకి భారీ వరద ప్రవాహం కారణంగా నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోవడం మంచిరేవుల గ్రామ ప్రజలకు శాపంగా మారింది. మూసీ నదిపై నాలుగు చోట్ల కల్వర్టులు ఉన్నా.. అన్నీ కూడా లో లెవెల్‌లో ఉండడంతో గండిపేట జలాశయం నాలుగు గేట్లు- ఎత్తి నీటిని విడుదల చేసిన వెంటనే ఈ కల్వర్టులపై నుంచి వరద ప్రవాహం ఉంటుంది. ఈ క్రమంలో.. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు కల్వర్టులపై నుంచి రాకపోకలు నిలిపివేసారు. ఈ పరిణామం.. మంచిరేవుల గ్రామస్తులకు ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో పెద్ద తలనొప్పిగా మారింది. ఉద్యోగాలు, ఉపాధి కోసం బయటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి చేరుకోవడానికి 4, 5 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ఇంటికి చేరుకోవాల్సి వస్తుంది. ఈ సమస్యను అధిగమించేందుకు నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన ప్రస్తుతం ఉన్న కల్వర్టు స్థానంలో పది అడుగుల ఎత్తులో బ్రిడ్జి నిర్మించేందుకు అధికారులు రూ. 40 కోట్లతో ప్రతిపాదనలు చేసి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా మంచి రేవుల గ్రామ ప్రజల సమస్యను గుర్తించి నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com